ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 03, ఫిబ్రవరి 2026 16 పేజీలు




## విద్యా వేత్తకు విశేష స్పందన

### ప్రచారంలో దూసుకుపోతున్న గౌతమి కృష్ణ

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : తొలిసారిగా కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్లో ఉన్న 27 డివిజన్

8వ పేజీలో...

# పదేళ్లు పత్తాలేరు ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారు




**ప్రభాతవార్త ప్రతినిధి. ఖమ్మం :** పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్లు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

2వ పేజీలో...

## సైన్స్ ఫెయిర్ పేరుతో అక్రమ వసూళ్లు

16లో.




# అశ్వారావుపేటకు.. అంతర్జాతీయ స్థాయి విద్య

- రూ.200 కోట్లు కేటాయించిన సర్కార్
- ప్రతీ పేద విద్యార్థినీ విద్యార్థులకు ఇందులో ప్రవేశం
- ప్రతిభ ఆధారంగా ఎడ్మిషన్లు
- నాణ్యమైన ఆంగ్లబోధన
- అత్యాధునిక టీచింగ్ కరికులం
- జాతీయ రహదారిపై 100 ఎకరాల స్థల సేకరణ

## ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు

అశ్వారావుపేట/ప్రభాతవార్త
దశాబ్దాల కాలంగా నాణ్యమైన విద్యకోసం ఎటువెళ్ళాలో తెలియక.,వెళ్ళినా ఎన్ని లక్షలు ఖర్చు చేయాలో బోధపడక సతమతమవుతున్న అశ్వారావుపేట

16 లో..



## పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

మొదటి పేజీ తరువాయి..

గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు."నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగు తుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతు న్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నా యని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభి వృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటే యాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజా రిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తవద్దు

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**

**-సరస్వతి అంత్య పుష్కరాలకు 30 కోట్ల బడ్జెట్..!**

**- 8 రోజుల్లో అంచనాలు సమర్పించాలని ఆదేశాలు..**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్ కు ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ..కాళేశ్వరంలో గత సంవత్సరం సరస్వతి పుష్కరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం మే 21 నుండి నిర్వహించబోయే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 30.60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లక్షలాది భక్తులు అంత్య పుష్కరాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు విద్యుత్ సరఫరా, దేవస్థానం ప్రాంగణంలో భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలలో చేపట్టిన శాశ్వత ప్రాతిపదిక పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రసాదం కౌంటర్, రైలింగ్, సరస్వతి విగ్రహం వద్ద పెయింట్ వర్క్స్ గ్రానైట్ పరచడంఆర్చ్ ల నిర్మాణం, విద్యుత్ పనులు, పెయింట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.లైన్ డిపార్ట్ మెంట్లతో సమావేశం నిర్వహించి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏర్పాట్లు కావాలసిన శాఖ పరమైన మంజూరులను వెంట వెంట నే పూర్తి చేసి టెండర్ లను పిలవాలని పనులు మొదలుపెట్టి నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని ఆమె తెలిపారు. 8వ తేదీ వరకు అంచనా ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, దేవాదాయ, వైద్య, ఆర్అండ్‌బి, విద్యుత్తు, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో

# ఎక్స్ అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరోక్ష విధానం ద్వారా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చి ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్‌ను సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీలోపు ోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..**

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...**

**-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటితో గెలిపించాలని రాష్ట్ర ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రజలను కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..**

గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని మంత్రి విమర్శించారు. మౌళిక సదుపాయాల కల్పనకు గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కేవలం ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు.

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ముఖ్యంగా మహలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషణ్ కార్డులు మంజూరు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు సొంత స్థలం ఉన్న పేదలకు ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు మరియు రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని కావున ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, ధన్వాడ, మేడిపల్లి సర్పంచ్‌లు చీటూరి మహేష్ గౌడ్, గడవేని పవిత్ర-దేవేందర్ యాదవ్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్, కామిడి వెంకట్ రెడ్డి, మజీద్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**-చిన్న తప్పులకు కూడా తావివవ్వద్దు..**

**-ఎన్నికల సిబ్బందికి రాహుల్ శర్మ దిశా నిర్దేశం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సి పల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థ వంతంగా, పారదర్శ కంగా నిర్వహించేం దుకు పిఓలు ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు.పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు.ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు కర్మాగారం ఊసెత్తని ప్రజా వ్యతిరేక బడ్జెట్...!

### సంపన్నులకు స్వర్గం..పేదలకు శాపం..?

### సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కె. ఖాసిం

*కొణిజర్ల ఫిబ్రవరి 02 ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్..ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో విఫలమై, సంపన్న వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చే విధంగా ఉందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కె ఖాసీం సోమవారం నాడు ఓ ప్రకటనలో విమర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశంలో పేదల మౌలిక అవసరాలను, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా కాకుండా, కనీస అవసరాలను కూడా తీర్చలేని విదంగా బడ్జెట్ ఉందని, ప్రజలంతా నిరసించాలి. సామాన్య ప్రజలకు వంటగ్యాస్, ఎరువులు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) వంటి అత్యవసరమైన అంశాలను పూర్తిగా పట్టించుకోలేదని, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ప్రజల ఆర్థిక సంక్షోభాలకు నివారణ చూపే సంక్షేమ పథకాలు ఇందులో కనిపించడం లేదని తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన బయ్యారం ఉక్కు కర్మాగారం (ఫ్యాక్టరీ) గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు. సామాన్య ప్రజలను పూర్తిగా విస్మరించి, సంపన్న వర్గాలకు, పెద్ద పెద్ద కార్పొరేట్లకు ఊతమిచ్చే విధంగా కేటాయింపులు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాలకు పూర్తిగా అనుకూలమని ఈ బడ్జెట్ మరోసారి తేటతెల్లం చేసింది. భారతదేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. రైతుల దివాలా సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి కూలీల వేతనాలు వంటి కీలక అంశాలకు తగిన బడ్జెట్లో కేటాయింపులు లేవు. ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మేడిపండు, తేనెపూతలతో రూపొందించబడిందని, లక్షలాది చిన్న పరిశ్రమలు మూతపడే ప్రమాద పొంచి ఉందని, వ్యవసాయ రంగం, విద్య, వైద్యం వంటి ముఖ్యమైన రంగాలకు అదనంగా నిధులు కేటాయించలేదు. మౌలిక వసతులు, సంక్షేమ రంగాలకు కోతలు మొదలయ్యాయి. ఉద్యోగాలు కల్పించేందుకు కొత్త అవకాశాలు ఈ బడ్జెట్లో కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బీజేపీ పాలిత కేంద్రం, ప్రతిపక్ష రాష్ట్రాలపై వివక్ష చూపే విధంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేసుకుంటూ, నిధుల కేటాయింపుల్లో అన్యాయం చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల ఆయిల్ కంపెనీల దోపిడీ మరింత పెరుగుతోంది. దీని భారం పూర్తిగా సామాన్య ప్రజలపై పడుతోంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే చర్యలు ఈ బడ్జెట్లో ఎక్కడా కనిపించలేదు. కనీసం పంటలకు గిట్టుబాటు ధరల విషయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. బయ్యారం స్టీల్ ప్లాంట్ సాధ్యతపై అధ్యయనం చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ఈ బడ్జెట్లో దాని గురించిన ప్రస్తావన లేదు. వ్యవసాయ రంగానికి రూ.1.27 లక్షల కోట్ల కేటాయింపులు చేశామని ప్రభుత్వం చెబుతున్నా, గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం 7 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది అంకెల్లో తప్ప, ఆచరణలో రైతులకు ఉపయోగపడేలా లేదు. ఎరువుల సబ్సిడీగా రూ.1.71 లక్షల కోట్లు ప్రకటించినప్పటికీ, యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకునే చర్యలపై స్పష్టత లేదు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే



ప్రణాళిక ఈ బడ్జెట్‌లో లేదు. దేశంలో మహిళలపై రోజురోజుకు హత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నప్పటికీ, మహిళా రక్షణ కోసం ప్రత్యేక నిధుల కేటాయింపులు లేవు. దేశంలో కోట్లాది మంది కౌలు రైతులు ఉన్నారు, కానీ వారికి ఎలాంటి రక్షణ లేదు. భూమిలేని పేదలు కోట్లాదిమంది ఉన్నప్పటికీ, వారి కోసం భూమి కేటాయింపులు గానీ, ప్రత్యేక పథకాలు గానీ లేవు. ఈ కొత్త బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి సరిపడ నిధులు కేటాయించలేదు. 125 రోజులు పని దినాలు పెంచామని గొప్పలు చెప్పిన మోడీ ప్రభుత్వం, దానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. ఈ బడ్జెట్‌లో ఉన్న ఉపాధి పనులే ఊడబీకేటట్టు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 125 రోజులు పని దినాలు కల్పించాలంటే సుమారు రూ.3 లక్షల కోట్ల అవసరం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధికి కేవలం రూ.95 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది పాత ఉపాధి కూలీల బకాయిలకే సరిపోని పరిస్థితి ఉంది. ఉపాధి కూలీలు దేశంలో కోట్లాదిమంది ఉన్నారు. 2008 కరువు కాలంలో, కరోనా సమయంలో ఉపాధి హామీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. అలాంటి పథకాన్ని అనేక ఆంక్షలతో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ఉపాధి పనుల ద్వారా దేశంలో 18.63 శాతం దళితులు, 17.32 శాతం ఇతర అణగారిన వర్గాలు ఉపాధి పొందుతున్నారు. గత ఏడాది 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితం చేశారు. రాష్ట్రంలో 57.46 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 1.21 కోట్ల మంది ఉపాధికి ఉపాధి దొరుకుతుంది. 100 నుంచి 125 దినాలను పెంచి అర్హులైన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది ప్రభుత్వాలపై ఉంది. కొత్తగా జాబ్ కార్డులు లేని లక్షలాది మందికి వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలి. ఉపాధి ఖర్చులో రాష్ట్రాలు 40 శాతం భరించాలనే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. ఇప్పటికే రాష్ట్రాలు 10 శాతం ఖర్చు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇది ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా సమాధి చేయాలనే ప్రయత్నంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం దెబ్బతింది, విద్య అందుబాటులో లేదు. ఆకలి చావులు, కరువు కాటకాలు, పనుల లేమితో వలసలు పెరుగుతున్నాయి. మైక్రో ఫైనాన్స్ అప్పుల భారంతో గ్రామీణ మహిళలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుటుంబాల్లో ఆర్థిక ఒత్తిళ్ల వల్ల గొడవలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు 125 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకం, రైతు వ్యతిరేకం, మహిళా వ్యతిరేకం, సామాన్యుల వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత,కేసు నమోదు

### అక్రమ రవాణా పై కఠినచర్యలు అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి

*అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 02*

సోమవారం తెల్లవారుజామున ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి అమ్మెర్ద కాలనీ వద్ద గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తీసుకు వస్తున్న కనితి శ్రీనివాస్ వద్ద నుంచి ఇసుక ట్రాక్టర్ ను స్వాధీన పరుచుకొని సీజ్ చేసి పిడి



యాక్ట్ క్రింద అతనిపై మరియు కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ పాయం నాగేశ్వరరావు కొపైన కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలినట్లయితే వారి ట్రాక్టర్ సీజ్ చేయబడుతుందనీ, అదేవిధంగా కేసు నమోదు చేయబడుతుంది. అక్రమ రవాణా పై కఠినచర్యలు తీసుకుంటామని అక్రమ రవాణా దారులను హెచ్చరించారు.

## నేడు మండల స్థాయి సీఎం కప్

### పోటీలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పోటీలను విజయవంతం చేయాలి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించనున్న సీఎం కప్ మండల స్థాయి పోటీలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోమ వారం తెలిపారు. క్రీడాకారులు, క్రీడా అభిమానులు, మండల కాంగ్రెస్ నాయకు లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ





ప్రజాప్రతినిధు లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాల ని ఆయన కోరారు.

# ఉపాధ్యాయురాలు వృత్తికే వన్నెతెచ్చిన రమణ

### మర్ల రమణ సేవలు అభినందనీయం

### ఇటు విద్యా బోధనలో అటు సామాజిక కార్యక్రమాలలో ఆమె అందరికీ స్ఫూర్తిదాయకం

### ఎంఈఓ జి.వెంకట్, హెచ్ఎం ఏ.శైల

### ఉద్యోగ విరమణ చేసిన రమణ ను

### ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజికల్ ఉపాధ్యాయు రాలుగా బాధ్యతాయుతంగా సమర్థవం తంగా పనిచేసి జనవరి 31న ఉద్యోగ విర మణ చేసిన మర్ల రమణ సన్మాన మహో త్సవ కార్యక్రమం సోమవారం పాఠశాలలో వైభవంగా పండుగ వాతావరణం లో ని ర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఏ.శైల ఆధ్వర్యంలో ఉపాధ్యాయు లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తు లు శాలువా కప్పి పూలమాలలతో ఘనం గా సన్మానించి ఆమె సేవలను ప్రశంసిం చారు. మర్ల రమణ, వెంకట పురుషోత్తమ రావు దంపతులను సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది. ము ఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ జి.వెంకట్, హెచ్ఎం ఏ.శైల మాట్లాడుతూ ఉపాధ్యా యురాలు రమణ సమగ్ర విద్యాభివృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు విశిష్ట సేవలు అందించి అందరికీ ఆదర్శంగా నిలిచార ని అన్నారు. ఇటు విద్యాబోధనతోపాటు అటు సామాజిక రంగంతోపాటు, సేవా కా ర్యక్రమాల్లో సైతం ముందు వరసలో నిలి చారని పేర్కొంటూ అభినందించారు. అనేకమంది విద్యార్థులు ఉత్తమ ఫలితా లను సాధించి ఉన్నత శిఖరాలను అధిరో హించడంలో రమణ అందించిన విద్యా బోధన, కృషి, పట్టుదలను ఎన్నటికీ మరు వలేమన్నారు. మానవత్వం పరిమళించిన మంచి ఉపాధ్యాయురాలు రమణ అని అన్నారు. అందరి మన్ననలను చూరగొన్న ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. ఉద్యో గ విరమణ చేసినప్పటికీ పాఠశాల, విద్యా ర్థులపై మమకారంతో 25 వేల రూపాయ లతో విద్యార్థులకు అవసరమైన టేబుల్ లను వితరణగా అందించినందుకు ఆమెను అభినందించారు. యుటిఎఫ్ సంఘంలో ఆమె కీలక పాత్ర పోషించార ని సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా పోరాడారని యుటిఎఫ్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆమెకు సం ఘం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం.నరసిం హారావు, మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, పిఆర్టియు మండల అధ్యక్షు లు పిట్టల రాములు, ప్రధాన కార్యదర్శి జే.వెంకన్న, టి పి టి ఎఫ్ నాయకులు జెవి, టీ టి ఎఫ్ నాయకులు లింగ నాయ క్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘా ల నేతలు లకావత్ బాలాజీ, హెచ్ఎంలు యశోద, రత్న కిరణ్, నెహ్రు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని రమణ ను వైభవంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడటం జరిగింది.



# ఖైదీలకు ఉపాధి

- జైల్లో అగర బత్తి తయారీ
- రానున్న రోజుల్లో మరింత విస్తరణ
- భద్రాచలంలో స్టాల్‌ని ప్రారంభించిన జైలు అధికారి జిడుగు ఉపేందర్









**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** జీవితం లో తప్పు చెయ్యని వారు ఉండరు... అలా అని తప్పు చేసిన వారు జైల్లో ఉంటున్నారా అంటే కానే కాదు... కొన్ని పొరపాట్లు వల్ల జైలు జీవితం గడిపేలా చేస్తుంది... అందుకే వారిలో మార్పు రావడం కోసం.... ఇంటికి వెల్లినాక ఉపాధి పొందడం కోసం జైలు సూపరిండెంట్ జైల్లో ఉపాధి వచ్చే చిన్న పరిశ్రమ ను అందు బాటులోకి తెచ్చారు... ఇప్పుడు ఆ పథకమే అగర బత్తి తయారీ కేంద్రం గా మారింది..ఈ తయారీ వారికి ఉపాధి తో పాటు వారి లో సత్ ప్రవర్తన కు మార్పు కాబోతుంది.... ఇప్పుడు భద్రాచలం లో తాజాగా అగర బత్తి స్టాల్ ను అందుబాటులో కి తీసుకు వచ్చారు.... భద్రాచలం ప్రత్యేక సబ్ జైల్ సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్..భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ లో రిమాండ్ లో ఉన్న విచారణ ఖైదీలకు జీవన ఉపాధిని కల్పించాలని లక్ష్యంతో ప్రారంభించిన అగరబత్తుల తయారీ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా దేవాలయంలో వాడిన పువ్వులను(నిర్మాల్యం) వాడి పూర్తిగా ఆరోగ్యకరమైన పదార్థాల తో తయారు చేసి ప్రజలకు అందించేందుకు పట్టణంలోని రామాలయం ప్రాంతంలో విక్రయ స్టాల్ ని ప్రారంభించామని ఉపేందర్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఉత్తర ద్వారం సమీపాన హెర్బల్ అగర్బత్తి స్టాల్ ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విచారణలో ఉన్న ఖైదీలలో పరివర్తన కల్పించే లక్ష్యంతో వారికి చేతి పనిని కల్పించామని అందులో భాగంగా అగరబత్తుల తయారీ విధానాన్ని నేర్పించి వారిచేతే స్వయంగా హెర్బల్ అగర్బత్తులను తయారు చేపించి విక్రయించేందుకు పూనుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంతో విచారణ ఖైదీలకు జీవన ఉపాధితో పాటు వినియోగదారులకు ఆరోగ్యకరమైన సువాసనల అగరబత్తులను అందించగలుగుతున్నామని తెలిపారు. పర్యావరణాన్ని పరీక్షించాలన్న లక్ష్యంతో హెర్బల్ అగరబతులతో పాటు భవిష్యత్తులో జూడో చేతి సంచుల తయారీ ని కూడా భద్రాచలం స్పెషల్ సబ్ జైల్లో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులకు అందుబాటులో ఈ హెర్బల్ అగరబత్తులను అందించడంతోపాటు ప్రతి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సైతం ఈ స్టాల్ ని అందుబాటులో ఉంచబోతున్నామని ఆయన అన్నారు. ఈ అగరబత్తులు విక్రయించడం ద్వారా వచ్చే లాభాలు పూర్తిగా ఖైదీలకే అందుతాయని వాటితో విడుదల అనంతరం వారు సామాన్య జీవితం గడపటానికి దోహదపడుతుందని ఉపేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక సబ్జెక్టు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ నిర్ణయం పట్ల పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పట్టణం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపేందర్ నిర్ణయంతో ఖైదీలు మారి వారి నూతన జీవనాన్ని ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉపేందర్ ను అభినందిస్తున్నారు.




## నేడు మారాయిగూడెం జాతర ప్రారంభం

- శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు తరలిరానున్న భక్త జనం





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మినీ మేడారంగా పిలవబడుతున్న దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర మంగళవారం ప్రారంభం కానుంది ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరగనుంది జాతర మొదటి రోజు మంగళవారం మండ మెలుగుటతో జాతర ప్రారంభమవుతుంది మారాయిగూడెం సరిహద్దునున్న చత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా అనేకమంది భక్తులు ఈ జాతరకు వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటూ ఉంటారు జాతర విజయవంతం చేయుటకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో త్రాగునీరు శానిటేషన్ క్లోరినేషన్ పనులను ముమ్మర పరిచారు ఇప్పటికే పలుమార్లు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు జాతర ఏర్పాట్ల పనులను పరిశీలించేందుకు మారాయిగూడెం గ్రామం వచ్చి జాతర కమిటీ సభ్యులతో పర్యవేక్షించారు అలాగే ప్రభుత్వపరంగా మారాయిగూడెం జాతర నిర్వహణకు 10 లక్షల రూపాయలు నిధులను ఎమ్మెల్యే చొరవతో మంజూరు చేయించారు ఈనెల 4వ తేదీన బుధవారం దేవత నిశానులు శ్రీ సారలమ్మ గుడికి వచ్చుట ఐదవ తేదీ గురువారం తల్లి దేవత(వనదేవత) శ్రీ సమ్మక్కగుట్ట నుండి గుడికి వచ్చుట ఆరవ తేదీ శంకు పండగ దేవతలిద్దరూ గద్దెలపై ఉండుట ఏడవ తేదీన తల్లి దేవత తిరిగి గుట్టకు వెళ్ళుట ఊరేగింపు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించనున్నారు.




# రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- సేవలను మరింత విస్తృతం చేయాలి
- తాళ్ళూరి పంచాక్షరయ్య, అధ్యక్షులు, తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు




**భద్రాచలం, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యదర్శి యేగి సూర్యనారాయణకు గౌరవ డాక్టరేట్ సామాజిక సేవలను గుర్తించి వచ్చిన సందర్భంగా డా.ఎస్. ఎల్. కాంతారావు, కోఆర్డినేటర్, ఐఆర్ఎస్ భద్రాచలం వారి అధ్యక్షతన అభినందన సభ స్థానిక రెడ్డి సత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాళ్ళూరి పంచాక్షరయ్య, అధ్యక్షులు తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం మరియు ఇతర స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలను అభినందిస్తూ విస్తృత పరిచి సామాజిక సేవలను అభివృద్ధి పరచాలని కోరారు. అదేవిధంగా డా.ఎస్.ఎల్.కాంతారావు ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అంధత్వ నివారణ కొరకు కంటి శస్త్ర చికిత్సా శిబిరాలు, క్యాన్సర్ వాధి నివారణ కొరకు నిర్ధారణ శిబిరాలు, సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా రక్తహీనత గుర్తించడం నివారణకు చికిత్స కొరకు ఐఆర్సిఎస్ హాస్పిటల్ అభివృద్ధి పరుస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో గిరిజన సంక్షేమం కొరకు కార్యక్రమాలు ఐఆర్సీఎస్ సభ్యుల సహకారంతో చేపడతామని తెలిపారు. అనంతరం ఐఆర్ సిఎస్ గత 5 సంవత్సరాలుగా చేపట్టిన కార్యక్రమాలను దృశ్యరూపకంగా ప్రొజెక్టర్ పై చూపించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ వారి సహకారం పట్ల ధన్యవాదములు తెలిపారు.సన్మాన గ్రహిత డా.యేగి సూర్యనారాయణ మాట్లాడుతూ తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ అనంతరం చేపట్టి పాల్గొన్న సేవా కార్యక్రమాల ఫలితమే నాకు ఈ డాక్టరేట్ అని ఆనందం వ్యక్తం చేస్తూ... నా మరణానంతరం నా దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల ప్రయోగ పరీక్షలకు ఉపయోగపడటట్లు ఉంటుందని, రెడ్ క్రాస్ సేవలను విస్తృత పరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు పి. దేశప్ప ప్రోగ్రామ్ చైర్మన్ నిర్వహించగా, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ భద్రాచలం జటాయువు, లయన్స్ క్లబ్ శ్రీరామ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రోటరీక్లబ్, గ్రీన్ భద్రాద్రి, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, కళాభారతి తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మారుతి నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జి. రాజారెడ్డి, లయన్ ఎ.జగదీష్, లయన్ కమలా రాజశేఖర్, డా.భాను ప్రసాద్, డా. జి.వి.వి. సుదర్శన్రావు, యశోద రాంబాబు, పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. ఎ.రమేష్ చంద్ర, డా.వి. కామేశ్వరరావు, డా.టి. విజయరావు, డా.సిహెచ్ స్పందన, డా.కృష్ణ ప్రసాద్, లయన్ సిహెచ్. నాగేశ్వరరావు, లయన్ నక్కా వెంకన్న యాదవ్, డా.లయన్ జి. భూపతిరావు, పరిమి సోమశేఖర్, వాసవిక్లబ్ గవర్నర్ చారుగుళ్ళ శ్రీనివాస్, ఆరుద్ర సత్యనారాయణ, అల్లం నాగేశ్వరరావు, సిహెచ్ లలిత, తాండ్ర వెంకటరమణ, వనమా కిరణ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తురాలు పోగొట్టుకున్న పర్సును అప్పగించిన పోలీసులు

- 20 నిమిషాల్లో పర్సును కనుగొన్న పోలీసు బృందం
- హర్షం వ్యక్తం చేసిన భక్తురాలు

**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కు చెందిన గోనం పూర్ణ సాయి శ్రీలక్ష్మి అనే భక్తురాలు ముందుగా పవిత్ర గోదావరి నది స్నాన ఆచరించడానికి పయనమై నదీ తీరాన బంగారం, ఫోను, నగదు కలిగిన పర్సును పెట్టి స్నానానికి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి పర్సు మాయం అవ్వడంతో పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇచ్చింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు 20 నిమిషాలలో పర్సును కనుగొన్నారు. పర్సులో రెండున్నర కాసుల బంగారం, నగదు వ్యక్తిగత ఆధారిత కార్డులు, మోటరోలా సి 13 మొబైల్ ఫోన్ వంటివి ఉన్నాయి. ఈ పర్సును పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్ లో తమ చేతులు మీదుగా భక్తురాలు పూర్ణ సాయి శ్రీ లక్ష్మీ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు.



**- పాన్ షాప్‌లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు**

భద్రాచలం పట్టణంలోని పలు పాన్ షాపులను భద్రాచలం పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యాం ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాన్ షాపులలో అక్రమ మద్యం, గంజాయి చాక్లెట్స్, నిషేధిత గుట్కాలు వంటివి విక్రయిస్తున్నారనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అటువంటివి ఎవరైనా విక్రయిస్తే కటకటాల పాలు కావాల్సిందేనని అన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఏమైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.



# ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- పలు సంక్షేమ అభివృద్ధి పనుల పురోగతిపై**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి02, ప్రభాతవార్త:**

అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ, రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జ, ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్, సింథటిక్ ట్రాక్, వెలుగుమట్ల, రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మిగులు భూసేకరణ వెంటనే పూర్తిచేయాలన్నారు. యాతలకుంట కు సంబంధించి మిగులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భూసేకరణకు సంబంధించి చెల్లింపుల కై చర్యలు వేగం చేయాలన్నారు. డిజిపిఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామసభలకు ఇరిగేషన్ ఈ ఈ లు హాజరవ్వాలన్నారు. అత్యంత ప్రాధాన్యతగల ప్రాజెక్ట్ అని కలెక్టర్ అన్నారు. మున్నేరు, పాలేరు ప్రాజెక్ట్ కు సంబంధించి సర్వే జరుగుతుందన్నారు. రిటైనింగ్ వాల్ కు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 17 కి.మీ. ల వాల్ నిర్మాణానికి గాను 9 కి.మీ. మేర నిర్మాణం పూర్తయిందన్నారు. మిగులు భూ సేకరణలో 60 శాతం భూ యజమానులు పనులకు అంగీకారం తెలిపారని, ఆ ప్రదేశాల్లోనూ పనులు చేపట్టి పూర్తిచేయాలన్నారు. లక్ష క్యూబిక్ మీటర్ల మెటీరియల్ 5 కి. మీ. మేర వాల్ నిర్మాణానికి సిద్ధం చేశామన్నారు. ప్రొటెక్షన్ వాల్ ప్రక్కన 30 ఫీట్ల రోడ్ వస్తుందని, నగర పరిధిలో వ్యూ పాయింట్ కు ఆలోచన చేయాలన్నారు.కేబుల్ బ్రిడ్జ కు సంబంధించి 75 శాతం పనులు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ కల్లా పూర్తి నిర్మాణం జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. షాపులు కోల్పోయిన వారికి వెండర్స్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్ పాలేరు రిజర్వాయర్ నుండి వివి పాలెం వరకు 50 కి.మీ. మేర చేయాల్సి వుండగా, ఇప్పటికీ 8 కి.మీ. మేర పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 367 ఎకరాలు ఎన్నెస్పీ, 71 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములున్నాయన్నారు. ఆక్రమణలకు గురయి చెరువులను గుర్తించి, తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఫ్రూట్ మార్కెట్ ఫెన్సింగ్ చేయాలని, కేటాయించిన భూమిని సంరక్షి ంచాలని అన్నారు. ఫ్రూట్ మార్కెట్ కు 2.35 ఎకరాల స్థలం కేటాయించినట్లు, నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు.8 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. మార్కింగ్ తో సహా అన్ని పనులు పూర్తిచేసి ఫిబ్రవరి 25 లోగా అందుబాటులోకి తేవాలన్నారు. ఫినిషింగ్ అద్భుతంగా ఉండాలని, నిర్వహణ పకడ్బందీగా చేయాలని అన్నారు. నీరు ఎక్కడ నిల్వకుండా, పడిన వర్షం నీరు పడ్డట్లే వెళ్లే విధంగా లెవల్స్ సరిగా వుండాలనారు.క్రికెట్ స్టేడియం 20 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు, ఫిబ్రవరి 10 కల్లా మంచి ఆర్కిటెక్చర్ తో డిజైన్ చేయించాలన్నారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం కి ప్లాన్ చేయాలన్నారు.రూ. 249 కోట్లతో నగరంలో యూజీడి పనులు జరుగుతున్నట్టు కలెక్టర్ అన్నారు. 6.8 కి.మీ. మేర పైప్ లైన్ పనులు పూర్తయ్యాయన్నారు. చేపట్టిన 2 ఎస్టీపి లలో పుట్టకోట ఎస్టీపీ పనులు పురోగతిలో వుండగా, దంసలాపురం ఎస్టీపీ భూసేకరణ తుది దశలో ఉందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో ప్రతిపాదిత పనుల్లో జూ మార్చికల్లా, ఎన్ఐసి భవనాలు జూన్ కల్లా పూర్తవుతాయని, మిగులు పనులన్నీ తుదిదశలో ఉన్నాయని అన్నారు. రోప్ వే పనుల్లో లోయర్ స్టేషన్ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. 2 నెలల్లో లోయర్ స్టేషన్ పనులు పూర్తవుతాయని, అప్పర్ స్టేషన్ పనులు మార్చి నెలలో మొదలవుతాయని తెలిపారు. డిసెంబర్, 2026 లోగా ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తవుతాయని అన్నారు. రోప్ వే కు సంబంధించి నెలవారీ కార్యాచరణ ప్రణాళిక సమర్పించామని అధికారులను ఆదేశించారు.చింతగుర్తి సర్వే నెం. 266 లో 505 ఎకరాలకు గాను 430 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగులు సర్వే ను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రతి మండలంలో 3 పెద్ద సర్వే నెంబర్లను ఎంపిక చేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసి, సరిహద్దులు ఫిక్స్ చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 75 శాతం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. స్లాబ్, బ్రిక్ పనులు సమాంతరంగా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే మే మాసాంతానికి నిర్మాణం పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతర్గత రహదారులు, హాస్టళ్లకు ప్రహరీల నిర్మాణానికి, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు సమర్పించలన్నారు. ఖమ్మం నియోజకవర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఏప్రిల్, 2027 కల్లా పూర్తయ్యేలా కార్యాచరణ చెయ్యాలన్నారు. పనుల పురోగతికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. స్వామి నారాయణ్ స్కూల్ కు సంబంధించి ప్రహరీ పనులు పూర్తయి,,నిర్మాణ పనులు ప్రారంభం అయినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి కావాల్సిన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ అన్నారు.మోడల్ మిర్చి మార్కెట్ కు సంబంధించి 7 షెడ్లలో 5 షెడ్ల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఎల్ఇడి బోర్డ్స్, వేయింగ్ బ్రిడ్జ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాఫ్ట్ వేర్ రూపకల్పన పనులన్నీ జూన్ కల్లా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి, మంజూరై ఇంకా ప్రారంభించని ఇండ్లకు లబ్ధిదారుని సంప్రదించి వెంటనే ప్రారంభించేలా చూడాలని, చేయని వారి ఇండ్లు రద్దు చేసి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తయి, లబ్ధిదారులకు అందించని వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతిలో ఉన్న నిర్మాణాల విషయమై ఇంకనూ కావాల్సిన నిధుల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రికి మంజూరైన ఫుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, తిరుమలాయపాలెం, కూసుమంచి ల లో 100 పడకల ఏరియా ఆసుపత్రులు, ముదిగొండ, ఎర్రుపాలెం లలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మధిర ఏరియా ఆసుపత్రిలో అదనపు పనులు, చింతకాని, సత్తుపల్లి లలో నర్సింగ్ కళాశాల నిర్మాణం, వైరాలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేసి, అందుబాటులోకి తేవాలన్నారు.ఖమ్మం నగరపాలక సంస్థలో విద్యుత్ వినియోగం తగ్గేలా నూతన మోటార్ లకు ప్రతిపాదనలు చేయాలన్నారు. నగర పరిధిలో ఏర్పాటుచేసిన డ్రిప్ లన్నీ పనిచేసే విధంగా చూడాలన్నారు. ఎనర్జీ ఆడిట్ చేపట్టాలన్నారు. వచ్చే వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేస్తూ, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ ఈ లు వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, రంజిత్, ఎస్డిసి రాజేశ్వరి, డిఈవో చైతన్య జైని, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరాలసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి మానవతా చేయూత

**– చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ ఆర్థిక సహాయం**



భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త: భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి పెరాలసిస్‌తో బాధపడుతూ ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఇద్దరు కుమార్తెలకు తండ్రి అయిన రవీందర్ అనారోగ్య కారణంగా పని చేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు భారం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్‌ను రవీందర్ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి చికిత్స కోసం నగదు సహాయం అందించారు. అదనంగా కుటుంబ ఆహార అవసరాల కోసం 50 కిలోల బియ్యం, పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి వీలైనంత మేర మానవతా కోణంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందిస్తే వారికి కొత్త ఆశ కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి రవీందర్ కు సహాయం చేయగలరని అన్నారు .

# మా గ్రామంలో ప్రైమరీ పాఠశాల అంగన్వాడి హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయించండి

- శ్రీరాంపురం చిన్నారుల వేడుకోలు
- చిన్నారుల అవస్థలు తీరేది ఎన్నడు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్వా వెంకటేశ్వర్లు (లడ్డా)

**సారపాక, ప్రభాతవార్త:** మా గ్రామంలో ప్రైమరీ పాఠశాల అంగన్వాడీ



కేంద్రం హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని శ్రీరాంపురం ఎస్టి కాలనీ చిన్నారులు అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. వారికి మద్దతుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు (లడ్డా) మాట్లాడుతూ శ్రీరాంపురం ఎస్టి కాలనీలో చిన్నారుల అవస్థలు తీర్చేదెప్పుడని ప్రజాప్రతినిధులను అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐటిడిఏ పిఓ రాహుల్ చొరవలతో గ్రావెల్ రోడ్డు నిర్మించినప్పటికీ గ్రామంలోని చిన్నారులు చదువుకునేందుకు రెండు కిలోమీటర్ల దూరం నడవాల్సిన దుస్థితి ఏర్పడిందని చిన్నారుల అవస్థలు తీర్చేటందుకైనా ప్రైమరీ పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని హెల్త్ సెంటర్ను నిర్మించాలని కోరారు. మరొక్కసారి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని తెలిపారు అలాగే ఐటిడిఏ పిఓ రాహుల్ ని కలిసి త్వరితగతిన భవనాలు నిర్మించి చిన్నారుల సమస్యలు తీర్చేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు.

# పీమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :** 202526 విద్యా సంవత్సరమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్నీ ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు డబల్యు డబల్యూ డబల్యూ .తెలంగాణ ఈపాస్. సి జి జి. జి ఓ వి.ఇన్ అనే వెబ్‌సైటు ద్వారా ఆన్లైన్ చేసుకోవలెనని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి

**- ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ అన్నారు. సోమవారం బడ్జెట్ పట్ల నిరాశ చెంది విద్యార్థులతో కలిసి ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టిందని, ఈ బడ్జెట్‌లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన మొత్తం రూ.1,39,289 కోట్లు మాత్రమే, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్‌లో సుమారు 2.6 శాతం మాత్రమే. జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉందని అన్నారు. ఉన్నత విద్య కోసం కేటాయించిన మొత్తం రూ.55,727 కోట్లు మాత్రమన ని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, పరిశోధనా సంస్థల అభివృద్ధికి ఇది పూర్తిగా సరిపోదు. ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడుతోందని, తద్వారా నూతనంగా ఏర్పాటు చేసస్తామన్న యూనివర్సిటీల ఏర్పాటు ఈ నిధులు సరిపోవు అని అన్నారు.ఒకవైపు విద్యాభివృద్ధి అంటూనే, మరోవైపు పాఠశాలల మూసివేత, నిధుల కోత ద్వారా ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తోందని కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం నిలిపివేసి, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడగ ఇందు, తుర్రం రాణి, కోసం సుమలత, మడకం రమ, బన్నీ సురేష్, కుమార్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000 తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరం గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక



రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు జాతీయ స్థాయి సెమినార్ల బ్రోచర్ ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఆహ్వానం**

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :**

పాల్వంచలో నిర్వహించనున్న మూడు జాతీయ స్థాయి సెమినార్లకు సంబంధించిన బ్రోచర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల బృందం ఆయనను ఈ జాతీయ స్థాయి సెమినార్ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించింది. బ్రోచర్ ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి సెమినార్లు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు జ్ఞాన మార్పిడి, పరిశోధనా దృక్పథం విస్తరణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ అకాడమిక్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కళాశాల అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రతినిధులు కేటీపీఎస్ 5-6 స్టేజ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావును కూడా కలిసి, కళాశాలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్లకు హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఈ అకాడమిక్ కార్యక్రమాల నిర్వహణను అభినందిస్తూ, ఇవి



విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, కామర్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పారెల్లి శ్రీనివాస్, మ్యాథమెటిక్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పొట్లపు శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి అకాడమిషియన్లు, పరిశోధకులు, విద్యార్థులు ఈ మూడు జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని కార్యక్రమాలను ఘన విజయంగా నిలపాలని హృదయపూర్వకంగా ఆహ్వానం పలికారు. చివరగా బ్రోచర్ ఆవిష్కరణకు సహకరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఏరియా జీఎంకు సన్మానం...

**రుద్రంపూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు కు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా బెస్ట్ ఆఫీసర్గా సెలెక్ట్ అయినందుకు సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గజమాలతో నూతన జీఎం ఆఫీస్ లో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఏరియా జీఎం కు ఉత్తమ ఆఫీసర్గా సెలెక్ట్ అయినందుకు వారి యొక్క కృషి పట్టుదల సింగరేణిని ఉత్పత్తి ఉత్పత్తి కథలో ప్రతి సంవత్సరం టార్గెట్ అన్ని హీరోల కంటే కొత్తగూడెం ఏరియా ముందంజలో ఉందని అన్నారు. దానికి జీఎం ఎంతో కృషి చేసినందువలన ఈ అవార్డు ఉత్తమ అవార్డు మనందరికీ గర్వకారణం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముక్కపాటి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా లైసెన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, ఎస్టీ లైసెన్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా భూక్యరాందాస్, నాయుడుపెల్లి యోహాన్ ఐఇఈడీ, మేనేజర్ ఎం వి టి సి



కొత్తగూడెం లక్ష్మణ్, డిప్యూటీ మేనేజర్ వీకే ఓ సి. అనిల్ కుమార్, జిమ్మిని మల్లేష్, అజ్మీర శ్రీనివాస్, హెచ్ ఓ డి ఆర్ సి ఎస్ పి , దౌర్య ఎస్టేట్ డిప్యూటీ మేనేజర్, పొన్నగంటి అంకుస సెంట్రల్ కమిటీ మెంబర్ చెరుపల్లి నాగరాజు, కే. మనీ విక్టరీ, మొగిలిపాక రవి, మోహన్, పీవీకే 5 ఇంక్లైన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండుసున్న..

**- మైనారిటీలకు మొండి చేయి**

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన 53.47 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ తో పాటు దేశంలోని మైనార్టీలకు మొండి చేయి చూపించిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధానిగా నరేంద్ర మోడీ వచ్చాక మైనార్టీలపై ప్రత్యక్షంగా వివక్ష సాధింపు ధరణి స్పష్టంగా అమలు చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రం నుండి కేంద్రానికి వెళ్లే కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరోసారి తెలంగాణ పట్ల వివక్ష చూప్పిందని ఆయన పేర్కొన్నారు. విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధిలేని నిదర్శనమని అన్నారు. వ్యవసాయ రంగంతో పాటు రైల్వే లైన్లు కోచ్ ఫ్యాక్టరీ విమానాశ్రయాల అభివృద్ధి భారత్ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ నిరుద్యోగం రూపుమాపేందుకు ఉద్యోగ ఉపాధి మార్గాలు జాతీయ రహదారులకు బడ్జెట్లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవడం, మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయత పన్ను లో ఎటువంటి వేసులుబాటు ఇవ్వకపోవడం, నిరుద్యోగం పెరుగుదల పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురాకపోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండ పోతున్నాయని దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణాళిక బడ్జెట్లో పొందు పరచలేదని ఇది పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని నయీమ్ ఖురేషి అభివర్ణించారు.

# ప్రజా ప్రతినిధులు ఎప్పుడైనా కార్యాలయాలను సంప్రదించవచ్చు

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో బొగ్గ నారాయణ, తహసిల్దార్ దారా ప్రసాద్**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 02,ప్రభాతవార్త :** ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపై ఎప్పుడైనా సంబంధిత కార్యాలయాలకు వచ్చి అధికారులను సంప్రదించవచ్చని ఎంపీడీవో బొగ్గ నారాయణ, తహసిల్దార్ దారా ప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే అధికారులు కూడా సర్పంచులు ప్రజల సమస్యలతో వచ్చినప్పుడు సానుకూల ధోరణితో వ్యవహరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌కు తెలియకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈ శివయ్య, ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, సీడీపీవో కనకదుర్గ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం మీరాబి, ఎక్సైజ్ ఎస్సై సరిత, ఏఈలు శ్రీకాంత్, మహేశ్వరి, రామకృష్ణ, డాక్టర్ రాజు, వెటర్నరీ డాక్టర్లు రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయని పార్టీలు

**- హస్తం కూటమిలో తేలేని సీట్ల పంచాయతీ**

**- "అదృష్టం"పై ఆశావాహుల ఆశలు**

**- మధిర మున్సిపాలిటీలో రసవత్తరంగా రాజకీయం**

**మధిర ప్రభాతవార్త:** మధిర మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ లో నామినేషన్ల ఉపసంహారణ గడువు కొన్ని గంటల్లో ముగుస్తున్నప్పటికీ పోటీ చేసే అభ్యర్థుల జాబితాలు సిద్ధం కానీ పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలుగా టిడిపి సీపీఐ పార్టీలు ఉన్నప్పటికీ రెండు పార్టీలతో సీట్ల అవగాహన వారం రోజులుగా కొనసాగుతూనే ఉంది. తెలుగుదేశం పార్టీ తమ అస్తిత్వమైన సైకిల్ గుర్తు లేకుండా బరిలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం పార్టీ తమకు ఆరు స్థానాలు కావాలని కోరుతుండగా సిపిఐ పార్టీ రెండు స్థానాలను గౌరవంగా తమకి కేటాయించాలని పట్టుబడుతుంది. అయితే మున్సిపాలిటీలో ఉన్న 22 వార్డుల్లో అధికార పార్టీ హోదా సంతరించుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ లో ఆశావాహులు ఎక్కువగా తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకునేందుకు మున్సిపల్ ఎన్నికలను వేదికగా చేసుకోవడంతో పెద్ద ఎత్తున 22 వార్డుల్లో నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే మిత్రపక్ష టిడిపి సీపీఐ పార్టీలు కూడా తమ ఆశిస్తున్న స్థానాల్లో నామినేషన్లను దాఖలు చేశాయి. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ మిత్రపక్షమైన సిపిఎంతో కలిసి బరిలోకి దిగుతున్నది. వీరి మధ్య సీట్ల అవగాహన వారం రోజుల క్రితమే కొలిక్కి రావడంతో సిపిఎం పార్టీ మూడు స్థానాల్లో మిగిలిన 19 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ పోటీకి సిద్ధమైంది. ఈ పార్టీలో కూడా ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేయడంతో కుదిరిన అవగాహనాల నేపథ్యంలో నామినేషన్ ఉపసంహారణ రోజు అధికార కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల ప్రకటన తర్వాత తుది జాబితాను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

**- అధికార పార్టీకి గెలుపు తప్పనిసరి**

మధిర మున్సిపాలిటీ ఏర్పడి న తర్వాత జరుగుతున్న మూడవ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోవడం అనివార్యంగా మారింది. దీంతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం కేంద్రంలో పార్టీ శ్రేణులతో విస్తృతమైన సర్వేలు నిర్వహించి గెలుపు గుర్రాల ను మాత్రమే బరిలోకి దించాలన్న ఆలోచనతో తుది జాబితా విడుదలకు మిత్రపక్ష అభ్యర్థుల కు కేటాయించే సీట్ల లో గెలుపు సాధిస్తారా లేదా అన్న అంశాన్ని ప్రత్యేక ఇంటిలిజెన్స్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి వరకు అటు సొంత పార్టీ నాయకులతో ఇటు మిత్రపక్షాల నాయకులతో మంతనాలు కొనసాగించడం జరుగుతూనే ఉంది.




**- అదృష్టం పై ఆశావాహుల ఆశలు**

టిక్కెట్లు లభిస్తే గెలుపు నాదే అన్న ధీమాలో అధికార పార్టీ కూటమి అభ్యర్థులు తమ రాజకీయ భవితవ్యంపై అదృష్టాన్ని నమ్ముకుని ప్రయత్నాలు చేస్తున్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్న హామీలు కొందరికి అనుకూలంగా మరికొందరికి ప్రతికూలంగా మారడం గమనార్హం.

**- పోటీల్లో బిజెపి జనసేన పార్టీలు**

ఈ విడత జరుగుతున్న ఎన్నికల్లో జాతీయ పార్టీ బిజెపి ప్రాంతీయ పార్టీ జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. బిజెపి ఒంటరిగానే అన్ని వార్డులకు పోటీ చేస్తుండగా, జనసేన 6 వార్డుల్లో అభ్యర్థులకు బీఫామ్ లు ఇచ్చింది.

మధిర మున్సిపాలిటీ వార్డులు - 22
మొత్తం జనాభా : 31,958
మొత్తం ఓటర్లు : 25679
మహిళా ఓటర్లు : 13424
పురుష ఓటర్లు : 12251
కొత్త ఓటర్లు : 305 మంది
ఇతరులు : 04
దాఖలైన నామినేషన్లు : 178
నామినేషన్ వేసిన అభ్యర్థులు : 165
కాంగ్రెస్ పార్టీ : 86
బిజెపి : 21
సిపిఎం : 9
టిఆర్ఎస్ : 40
టిడిపి : 09
సిపిఐ : 06
స్వతంత్రులు : 08
ఉపసంహరణలు : 02
బరిలో మిగిలిన వారు : 163

## ఎస్సై "వాకా"కు సిపి అభినందనలు

**మధిర ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

బాల కార్మికులను విముక్తి చర్యల్లో భాగంగా చేపట్టిఆపరేషన్ స్మైల్12 లో బాధ్యత యుతమైన పాత్ర నిర్వహించిన మధిర పట్టణ ఎస్ఐ వాక చంద్రశేఖర రావు ను సిపి సునీల్ దత్ అభినందించారు. ఆపరేషన్ స్మైల్ లో వైరా సబ్ డివిజన్ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలు కమిషనరేట్ పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ మేరకుసోమవారం సిపి కార్యాలయంలో ఈ మేరకు ఎస్సై కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సిపి రామాన్నుజ ఉన్నారు.



## ఎరువుల దుకాణాలపై ఏడిఏ విజయ్ చంద్ర ఆకస్మిక తనిఖీలు

**ముదిగొండ ప్రభాతవార్త:**



ముదిగొండ మండలంలో ఎరువుల దుకాణాలపై ఏడిఏ విజయ్ చంద్ర ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభి, గంధసిరి, వనంవారి కిష్టాపురం, ముదిగొండ గ్రామాల్లోని ఎరువుల షాప్‌లను ఆయన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలు, రికార్డులు, బిల్ బుక్కులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్వహణ జరుగుతున్నదీ లేదీ తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సరైన ధరకు అందేలా దుకాణదారులు తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరితతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జూలూరుపాడు పీహెచ్సీని ఆకస్మికంగా సందర్శించిన డీఎంహెచ్వో

**- సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై ఆగ్రహం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:**



స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు, రోగుల గదులను, మందులు నిల్వ చేసే గది, రక్త పరీక్షలు చేసే గదులను పరిశీలించారు. ఫార్మసీ మెయింటెనెన్స్ రికార్డులతో పాటు రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సమయపాలన పాటించని ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్, కొందరు వైద్య సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో విధుల పట్ల సిబ్బంది నిరక్ష ్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోజువారీ రోగుల సంఖ్య, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందుల నిల్వలు, ఆసుపత్రిలో సౌకర్యాలు వంటి పలు అంశాల గురించి వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లును అడిగి వివరాలు తెలుసుకున్నారు.




## చలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**- పోరాటాన్ని జయప్రదం చేయండి**

**- ఉపాధ్యాయ సంఘాల జెఏసి పిలుపు**



**బోనకల్, ప్రభాతవార్త :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దుచేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు పనికి తగ్గ మినిమమ్ టైమ్ స్కేల్ అందించాలని, పాఠశాలల విలీనం మూసివేతలను ఉపసంహరించుకోవాలని, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని , బోధనకే పరిమితం చేయాలని, ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లను సవరించాలనే తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ,,జాతీయస్థాయిలో అన్ని సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టో గా (ఎ ఐ జె ఎ సి టి ఒ ) ఏర్పడి ఫిబ్రవరి5వ తేదీన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఛలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై పోరాటాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల జిల్లా జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. మార్చి టు పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయము నందు పోస్టర్ (గోడపత్రిక) ఆవిష్కరణ జరిగింది. మార్చి టు పార్లమెంట్ కార్యక్రమం ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చింతల. రవికుమార్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులుపి. గోపాలరావు, పిఆర్టియు నాయకులు జి ఝాన్సీ,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, మండల కోశాధికారి పి. నరసింహారావు, కొంగర నరసింహారావు, కె. సురేష్, ఎం నరేష్, విజయలక్ష్మి ్మ, జి .పావని, మోనిక, ప్రశాంత్, పి ఆర్ టి యు నాయకులు జి నాగేశ్వరరావు , మంజూష టీఎస్ యుటిఎఫ్ నాయకులు సత్యానందం, హరి, ఎం తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి: సిఐటియు

**బోనకల్, ప్రభాతవార్త :** కార్పొరేట్ శక్తులకు గ్రామీణ ధనిక వర్గాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వి. బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005 కొనసాగించాలని కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో స్థానిక బోనకల్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గూగుల్ నరేష్ సిఐటి జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కూలీలతో పాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు పాల్గొని ఈ యొక్క సమ్మెను జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉప్పర్ల శీను సిహెచ్ బ్రహ్మం ఎస్కే సుభాని వి సీత ఎం తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్తకు విశేష స్పందన...

**- ప్రచారంలో దూసుకుపోతున్న గౌతమి కృష్ణ**

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :







తొలిసారిగా కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్లో ఉన్న 27 డివిజన్ స్థానాలకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పట్టణంలో మరింత కోలాహలం నెలకొంది. అయితే పాల్వంచ 45వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న విద్యావేత్త మాగులూరి శివరామకృష్ణ ప్రసాద్ అలియాస్ గౌతమి కృష్ణ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పాల్వంచలో గౌతమి స్కూల్ ద్వారా నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా నడుచుకుంటున్న వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు. సిపిఐ పార్టీ తరఫున 45 వ డివిజన్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఆయన సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఓటర్లు సైతం గౌతమి కృష్ణకు మద్దతుగా ఉన్నట్లు తెలుస్తోంది. తమ ప్రాంతం అభివృద్ధి కావాలంటే విద్యావేత్తను గెలిపించుకోవాలని యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది.

# అంతా "హస్తా"గతమేనా.?

**- ఈసారి కూడా అధికార పార్టీకే అందలమా.?**

**- పొత్తుల కోసం ఎదురుచూస్తున్న మిత్రపక్షాలు**

**- తాము సిద్ధంగా ఉన్నామంటున్న "హస్తం" పెద్దలు..**

**- దోబూచులాడుకుంటున్న కాంగ్రెస్, సిపిఐ**

**- "కారు"కు ఒంటరి పోరు తప్పదా.?**

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్నా కార్పొరేషన్ ఎన్నికల సమయం రానే వదిలేసింది. మంగళవారం సాయంత్రం నాటికి నామినేషన్ల ఉపసంహరణలు జరిగి అసలు బరిలో ఉండే అభ్యర్థుల లెక్క స్పష్టంగా తేల నుంది. ఏ పార్టీ నుంచి ఎంతమంది అభ్యర్థులు ఎన్ని స్థానాలకు పోటీ చేస్తున్నారు... ఒకే స్థానానికి ఎన్ని పార్టీలు బరిలో ఉన్నాయి... ఒకే పార్టీకి చెందిన రెబల్స్ ఎంతమంది బరిలో ఉన్నారు.. పొత్తుల కారణంగా ఎవరెవరు నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు... అని విషయాలన్నీ కొన్ని గంటల్లో తెలియనుంది. అయితే నామినేషన్ల ముందు నుండే ఎన్నికల కోలాహాల మొదలు కావడంతో ప్రధాన పార్టీలన్నీ పొత్తుల కోసం ప్రతిపక్షాలు మిత్రపక్షాలతో సంప్రదింపులు జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు అయితే అధికార పార్టీ ఒంటరిగా బరిలో ఉండి కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం అంటూ ఓవైపు మంత్రులు పార్టీ పెద్దలు చెబుతున్నా కానీ మన వైపు తాము పొత్తులకు సిద్ధంగా ఉన్నామంటూ స్వయానా అధికార పార్టీ మంత్రి వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. అయితే సిపిఐ కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తుల విషయం దోబూచులాటగా మారిందని, గులాబీ పార్టీ మాత్రం ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

**- కార్పొరేషన్‌లో కూడా అధికార పార్టీకే అందలమా.?**

పంచాయతీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే జిల్లా వ్యాప్తంగా ఎక్కువ సర్పంచ్ స్థానాలను అధికార పార్టీ కైవసం చేసుకుంది. కొన్ని పంచాయతీల్లో పొత్తులతో మరికొన్ని పంచాయతీల్లో ఒంటరిగా బరిలో నిలిచి విజయం సాధించడంతో పంచాయతీ ఫలితాలు కార్పొరేషన్ ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు దీనితో కచ్చితంగా కార్పొరేషన్ ఎన్నికల్లో ఈసారి కూడా తామే చైర్మన్ పీఠాన్ని అధిష్టించి ఎక్కువ డివిజన్లను కైవసం చేసుకుంటామంటూ అధికార పార్టీ పెద్దలు చెప్పకనే చెప్తున్నారు. ప్రజల్లో మంచి ఆదరణ ఉందని ప్రస్తుతం తమ పార్టీ అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరు పోటీ చేసిన వారి గెలుపు నల్లేరు పై నడికే అని కార్యకర్తలు నాయకులు చెప్పుకుంటున్నారు. దీనికి తోడు ఇతర పార్టీల నుండి బరిలో నిలిచి లేదా స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన వారు సైతం మరలా అధికార పార్టీ చెంతకు చేరక తప్పదని అందుకే అధికార పార్టీ అభ్యర్థుల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

**- పొత్తుల కోసం ఎదురుచూస్తున్న మిత్రపక్షాలు**

మిత్రపక్ష పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన తర్వాత, చేయక ముందు నుంచి ప్రధాన పార్టీలతో పొత్తులు పెట్టుకునేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. తమ పార్టీకి ఏ డివిజన్లో బలం ఎక్కువ ఉందో అక్కడ తమ అభ్యర్థులను గెలిపిస్తే కార్పొరేషన్ లోని ఇతర డివిజన్లో తమ పార్టీ తరఫున ప్రచారం చేసి మద్దతుగా ఆయాపాటి అభ్యర్థులు గెలుపు కోసం తామంతా పని చేస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే నామినేషన్ల ఉపసంహరణ కు ముందే పొత్తులు కుదిరితే వేరే డివిజన్లో పోటీ చేసిన తమ అభ్యర్థులను పోటీ నుంచి తొలగించి తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీ అభ్యర్థులకు అడ్డు రాకుండా చూసుకుంటామని తన పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసే ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించేందుకు నిరంతర కృషి చేస్తామంటూ హామీలు ఇస్తున్నట్లు తెలుస్తోంది దీనికోసం రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని రాజీ కుదురుచుకుంటున్నట్లు అవగతమవుతోంది.

**- దోబూచులాడుకుంటున్న కాంగ్రెస్ సిపిఐ...**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కొత్తగూడెం నియోజకవర్గం లో మంచిపట్టు ఉన్న సిపిఐ పార్టీ పొత్తుల విషయంలో దోబూచులాడుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పొత్తులు పెట్టుకోవాలని చూసుకున్నా కానీ అధికార పార్టీ అనుకూలంగా లేకపోవడంతో ఎవరికి వారు ఒంటరిగా బరి చాలావరకు అధికార పార్టీకి సిపిఐ గట్టి పోటీగానిలిచింది. దీంతో స్థానికంగా అధికారంలో ఉన్న సిపిఐ మద్దతుతో తాము కార్పొరేషన్ చైర్మన్ ఇస్తానని కైవసం చేసుకొని వైస్ చైర్మన్ సిపిఐ కి కట్టబెట్టాలని యోచనలో ఉన్నట్లు ఆయా పార్టీల నాయకులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. సిపిఐ సైతం ఒంటరిగానే బరిలో ఉండే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ పొత్తుల కోసం సిపిఐ ని ఆహ్వానించిన అంతగా ఆసక్తి చూపడం లేదనే వార్తలు వినపడుతున్నాయి.

**- కారుకు ఒంటరి పోరు తప్పదా.?**

కార్పొరేషన్ ఎన్నికల్లో కారు గుర్తు పార్టీకి ఒంటరి పోరు తప్పద.? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. తమతో కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని కార్పొరేషన్ లో విజయం సాధించాలని ఆలోచనతో ఉన్న కారు పార్టీ పొత్తుల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పొత్తులు ఉన్న లేకపోయినా కానీ అన్ని స్థానాల నుండి టిఆర్ఎస్ పార్టీ పోటీ చేసి కచ్చితంగా విజయం సాధిస్తామంటూ పార్టీ పెద్దలు చెప్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజల నాడిని తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు కార్పొరేషన్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ టిఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలో, అధికార పార్టీకి ఎందుకు వేయకూడదు అనే అస్త్రంతో ప్రచారంలో దూసుకుపోనున్నారు. ఇప్పటికే వి ఆర్ ఎస్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును ప్రచురించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చాయి ఏవి నెరవేర్చలేదు అన్నిటిని ప్రజల ముందుకు తీసుకుపోయి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో తమకు అనుకూలంగా ఓట్లు పడేలా పథకంతో పయనిస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

**- తాము సిద్ధమే అంటున్న "హస్తం" పెద్దలు**

ఎన్నికల్లో పొత్తులతో ముందుకు సాగేందుకు తాము సిద్ధంగానే ఉన్నాము... సిపిఐ ముందుకు రావాలంటూ అధికార పార్టీ మంత్రి ఆదివారం కొత్తగూడెంలో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఐక్యంగా పనిచేద్దాం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచి చూపిద్దామంటూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు మరింత ఉత్సాహంతో పని చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పొత్తులపై సిపిఐ ముందుకు రావాలని తాము మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి చెప్తుండగా, జిల్లాకు చెందిన మరో మంత్రి మాత్రం తాము ఒంటరిగానే బరిలో ఉంటామని పొత్తులు లేకపోయినా తాను గెలిచి తీరుతామంటూ చెప్తున్నారు. అయితే సిపిఐ తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా ఒంటరిగానే అన్ని స్థానాల్లో నిలబడి తమ సత్తాను చాటి కార్పొరేషన్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందా అనే విషయాలు నామినేషన్ల ఉపసంహరణల ప్రక్రియ ముగిసిన తర్వాత బహిర్గతం కానుంది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# లోతువాగు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్

లక్ష్మీ     మ్రదేవిపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



లక్ష్మీ     మ్రదేవిపల్లి మండలం లోని లోతువాగు గ్రామపంచాయతీ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. పోడు భూములకు పట్టాలు, మోకాళ్ళ గుంపు, పడిగ గుంపు, గ్రామాలలో నివసించే ప్రజలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని, నూతనంగా అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించాలని, నూతన పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా నిర్మాణం చేపట్టేలా చూడాలని, మాదిగ పోలు రోడ్డు నిర్మాణం, పంచాయితీలో అవసరమైన చోట్ల కరెంటు స్తంభాల ఏర్పాటు,పలు సమస్యలపై కలెక్టర్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లోతువాగు ఉపసర్పంచ్ పాషా,పంచాయతీ కార్యదర్శి తుమ్మల వెంకట్, సిపిఐ నాయకులు ఈసం రాములు,పడిగ ప్రశాంత్, మల్లూరి రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**పాల్వంచ క్రైమ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులుపాల్గొన్నారు.






## శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ ఎస్ఎల్ ఆర్

### - 360తో మిరప పంటలో అధిక దిగుబడులు

ఖమ్మం గాంధీచక్ ప్రభాతవార్త ఫిబ్రవరి 2:







సోమవారం నాడు శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ వారి ఎస్ ఎల్ ఆర్ 369 మిరప పంట వై ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామంలో ఆదర్శ రైతు మలిరెడ్డి ముత్తారెడ్డి మిరప తోటలో సుమారు 400 మంది రైతుల తోటి అవగాహన సదస్సు కంపెనీ వారి సహకారంతో డిస్ట్రిబ్యూటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎస్ ఎల్ ఆర్ 369 మిరప రకంలో రోగాలు, చీడపీడలు తక్కువగా ఉంటుందని కంపెనీ ప్రతినిధిలు పగిళ్ల పుల్లారావు, పాలకుర్తి భాస్కర్ రైతులకు వివరించారు. ఈ సంవత్సరం వాతావరణం బాగా లేకపోవడం వల్ల, అధిక వర్షాల వల్ల తమ ప్రాంతంలో చాలా మంది రైతుల మిరప తోటలు దెబ్బతిన్నాయని రైతు ముత్తారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ఎస్ ఎల్ ఆర్ 369 రకంలో తన పొలంలో 30 నుంచి 35 క్వింటాలు దిగుబడి వస్తుందని రైతు ఆశించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ సాయి కృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఖమ్మం మురళి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:




శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జనవరి 28వ తేదీ నుండి జనవరి 31 వరకు నిర్వహించిన సీఎం కప్ లో భాగంగా ఫుట్‌బాల్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబర్చారు. వివిధ విభాగాలలో నిర్వహించిన ఈ పోటీలలో ఎన్.భువనచంద్ర, 600మీ. లో 3వ స్థానం, 60మీ. విభాగంలో 2వ స్థానంను, ఎమ్.యశ్వంత్ 600మీ. లో 3వ స్థానాన్ని గెలుచుకోగా, ఫుట్‌బాల్‌లో ఎస్.కె.అఫ్రోజ్, మైఖేల్, అపురూప్‌లు ఫుట్‌బాల్ టీంలో విశేష ప్రతిభ కనబర్చి తమ టీమ్‌కి సీనియర్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని, ద్వితీయ స్థానాన్ని గెలుచుకొని బహుమతులు పొందడం జరిగినది. ఈ సందర్భంగా స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో చదువుతో పాటు విద్యార్థులకు ఆటలలో కూడా ప్రోత్సహించి, ఇలాంటి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, ఇలా చేయడం వలన పిల్లల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

## ఊరు బాగుండాలి.. అందులో నేను ఉండాలి..

### - గ్రామ సమైక్య బిల్డింగ్‌కు పదిలక్షల విలువచేసే స్థలాన్ని దానం చేసిన బుచ్చియ్య

### - బుచ్చయ్య అంటే భూ స్వామి కాదు....

### - గొప్ప మనసున్న మహారాజు......

### - మండలంలో ఆదర్శంగా నిలిచిన బుచ్చయ్య....

చంద్రుగొండ ప్రభాతవార్త :








చంద్రుగొండ మండలంలో గ్రామ సమైక్య నూతన భవనాలు మండలంలో మొత్తం 24 నూతన భవనాలకు గాను ప్రస్తుతానికి 12 వివో లకు గ్రామా పంచాయితీలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను అధికారులు సేకరిస్తున్నారు కొన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ భూమి అనుకూలంగా లేని చోట దాతల ద్వారా స్థలాలను సేకరిస్తున్న క్రమంలో బెండలపాడు గుర్రాయి గూడెం మద్దుకూరు రేపల్లె వాడ.గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న భవనాలు స్థల సేకరంలో అధికారులకు ఊహించని రీతిలో మిగిలిన గ్రామపంచాయతీలకు భిన్నంగా ప్రభుత్వ భవనానికి స్థలం ఇచ్చేందుకు రేపల్లెవాడ గ్రామపంచాయతీలో ఇద్దరు పోటీ పడుతుండగా అధికారులు ఆశ్చర్యపోయి అవాక్కైనారు అన్ని రకాల సంపాదన ఉన్నవాళ్లే దానం చేసే అందుకు ముందుకు రాని ఈ రోజుల్లో తను ఇల్లు కట్టుకోవాలని కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామ నడి బొడ్డులో ఉన్న రెండు గుంటల స్థలాన్ని ఎనిమిది లక్షలకు పైగా కొనుగోలు చేసి లక్షలు పోసి గ్రావెల్ తో నింపిన స్థలాన్ని గ్రామం ప్రజలకి. ప్రభుత్వానికి ఉపయోగపడేలా ఉంటుంది అంటే తనకు ఉన్న దానిలో ఇచ్చే అందుకు ముందుకు వచ్చిన ఎనుముల బుచ్చ సాదా సీదా జీవితాన్ని గడుపుతున్న బుచ్చయ్య తను కొనుగోలు చేసిన ఇంటి స్థలమును గ్రామంలో గ్రామ సమైక్య భవనానికి సుమారు 10 లక్షలు విలువు చేసే రెండు గుంటల భూమిని గ్రామ పెద్దలు.మరియు అధికారుల సమక్షంలో ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకునేలా. సోమవారం అగ్రిమెంట్ చేసి అందజేసినాబుచ్చయాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం మండలంలో ప్రభుత్వ స్థలం ఉంది అంటే రాబందుల వాలి కబ్జా చేసి ఆక్రమించుకుని అది చాలదు అని అక్రమ సంపాదన కోసం అమ్మకాలు జరుగుతున్న ఈ రోజుల్లో ప్రభుత్వ కార్యకలాపాలకు స్థలం దానం ఇస్తున్నారు అంటే తాత ముత్తాతల నాటి స్థిర ఆస్తిలలో కాస్తో కోస్తూ గ్రామ పెద్దలు ఒత్తిడి పై తప్పుకోలేని పరిస్థితుల్లో ఇస్తుంటారు అట్లాంటిది ఏకంగా ఇంటి స్థలం కోసం కొని అది ప్రభుత్వ భవనానికి విరాళం అందజేసిన ఎనుముల బుచ్చయ్య మండలంలో అందరికీ ఆదర్శంగా నిలిచాడు బుచ్చయ్య...... ఏమి భూ సామి కాదు ఆన్లైన్లో అతని పేరుపై ఎకరం భూమి కూడా లేదు గ్రామంలో చిన్న మేకల వ్యాపారి అయినా సరే కన్నా ఊరు బాగుండాలి..... అందులో తను ఉండాలని..... అనే లక్ష ్యంతో గ్రామపంచాయతీలో గతంలో కూడా ప్రభుత్వ పంచాయతీ భవనాకు స్థలాన్ని ఇస్తానన్నాడు వేరే వారు ఇవ్వడంతో అప్పుడు అవకాశం రాకపోవడంతో వేచి చూసిన బుచ్చయ్య కు ప్రస్తుతం వచ్చిన మరో అవకాశాన్ని వదులుకోలేక అదే ఊరిలో మరో వ్యక్తి ఇస్తాను అని పోటీ పడ్డ కూడా లేదు ...లేదు... నేనే ఇస్తాను అని అందరి సమక్షంలో అగ్రిమెంట్ చేసిన బుచ్చియ గ్రామ ప్రజల మన్నులను పొందిన బుచ్చయ్యను మండలంలో ఎందరో ఆదర్శంగా తీసుకోనున్నారు ఈ సందర్భంగా బుచ్చయ్య ప్రభాతవార్త తో మాట్లాడుతూ మనం ఈ లోకానికి వచ్చిన మా.... పోయినామా .....అన్నది కాదు ....మనం ఏమి చేస్తున్నామో ఎందరికి ఉపయోగం పడుతున్నామన్నదే ముఖ్యం అట్లాంటి నా ఊరు కోసం ఏమైనా చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్న ను గతంలో నేను ఊరు కోసం ఏం చేశానో ఊరు ప్రజలకు తెలుసు అట్ల అని గొప్ప చెప్పుకునే వ్యక్తిత్వం నాది కాదు గ్రామంలో గ్రామ సమైక్య వివో కు. ... నూతన భవనం మంజూరు అయినట్లు తెలిసింది ఊరు మధ్యలో ఉంటే అందరికీ బాగుంటుంది అన్న ఆశ.... అందుకే తన ఇంటి కోసం కొన్న స్థలాన్ని ఇవ్వటానికి ఒక్క క్షణం కూడా ఆలోచన చేయలేదు సుమారు 10 లక్షలు విలువ చేసే రెండు గుంటల ఇంటి స్థలాన్ని ఇస్తా అన్నాను అన్నట్లుగానే అందరి సమక్షంలో అగ్రిమెంట్ చేసి ఇవ్వడం జరిగింది అంటూ బుచ్చయ్య సంతోషం వ్యక్తం చేసినారు.

## జర్నలిస్ట్ ఈశ్వరిని పరామర్శించిన టిజెఎఫ్ జర్నలిస్టుల బృందం

ఖమ్మం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దక్ష టీవీ జర్నలిస్ట్ వంగూరు ఈశ్వరిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి జే ఎఫ్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈశ్వరి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్ ఐదు వేల రూపాయల తన సొంత డబ్బులు ఆమెకు ఆర్థిక సహాయం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (టీ జే ఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి , జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు బసవయ్య చౌదరి, హాస్పిటల్ ఇన్చార్జి మధు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యాలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సాయి కార్తీక్ , కళ్యాణ్ ,జిల్లా నాయకులు కె.వి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి . పానకాలరావు, రేపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఉల్లోజు రమేష్, ప్రచార కార్యదర్శిలు నల్లమోతు శ్రీనివాస్ , కూరపాటి నరేష్, శేఖర్ ,పి. సతీష్ కుమార్ ఎస్ పి రావు, పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ నిర్మాణ పనులు పరిశీలన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామమైన బొజ్జికుప్ప గ్రామం వద్ద గుర్రాలబైలు వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ పనులను భద్రాచలం ఇరిగేషన్ శాఖ ఈఈ సయ్యద్ అహ్మద్ జానీ సోమవారం సందర్శించి పరిశీలించారు 3.30 కోట్ల రూపాయల నిధులతో ఈ నిర్మాణ పనులను అధికారులు చేపట్టారు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని ఆయన సూచించారు ఆ ప్రాంతంలో వృధాగా పోతున్న నీటి నిలువ కోసం ఈ చెట్టాం నిర్మాణాన్ని చేస్తున్నారు దీంతో కొంతమంది రైతులకు సాగునీరు అవసరాలు తీరనున్నాయి ఈ కార్యక్రమంలో డి ఈ ఈ మధుసూదన్ రావు ఎఈ రాజ్ సుహాస్ తదితరులు పాల్గొన్నారు.



## పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**
మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మచ్చ నరసింహారావు సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను క్యాంపు కార్యాలయంలో కలిసి మల్లెలమడుగు గ్రామంలో చెయ్యవలసిన అభివృద్ధి పనులు కోసం వినతి పత్రం అందచేశారు. ముఖ్యంగా నూతన పంచాయతీ కార్యాలయం,అంతర్గత రోడ్లు, త్రాగు నీరుతదితర అంశాలపై వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము పెద్ద రాఘవులు,ఆవుల రవి, మానాది వెంకన్న,గొడ్ల విజ్జి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తప్పకుండా అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారన్నారు.మల్లెల మడుగు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారని సర్పంచ్ మచ్చా నరసింహారావు తెలిపారు.

## పినపాక ఏజెన్సీలో రోడ్ల అభివృద్ధికి రూ.185 కోట్లు నిధులు మంజూరు

- మారనున్న రోడ్ల రూపురేఖలు
- సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- పినపాక ఎమ్మెల్యే పాయం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**
పినపాక నియోజకవర్గం లోని రహదారులకు మహర్దశ పట్టనుంది. ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు పడింది. ఇక రహదారుల రూప రేఖలు మారనున్నాయి. పినపాక శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు నిరంతర కృషి, ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తుల ఫలితంగానియోజకవర్గంలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు జారీ చేసింది. పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు సోమవారం ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఏఎం)తో పాటు నాన్‌ప్లాన్ నిధుల కింద మంజూరైన ఈ రహదారి పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అనిశెట్టిపల్లి – అల్లపల్లి రహదారి విస్తరణ (రూ. 98.88 కోట్లు)ఏజెన్సీ ప్రాంతాలకు కీలకమైన ఈ రహదారిని రెండు లైన్లుగా విస్తరించనున్నారని అన్నారు. ఫేజ్-1లో గంగారం, సిద్దారం, అనంతోగు, తిర్లాపురం మీదుగా మొదటి 25 కి.మీ విస్తరణకు రూ. 68.67 కోట్లు, ఫేజ్-2లో మిగిలిన 11 కి.మీ పనులకు రూ. 30.21 కోట్లు నిధులు మంజూరు వచ్చిందని అన్నారు. ఏపీ స్టీల్ (ఎన్ ఎం డీసీ) – పినపాక పట్టినగర్ రోడ్డు (రూ. 17.56 కోట్లు),సీతారాంపట్నం, కేటీపీస్, పాండురంగాపురం, ఉప్పుసాక మీదుగా వెళ్లే సుమారు 20 కి.మీ రహదారిని బలోపేతం చేయనున్నారని చెప్పారు. బూర్గంపహాడ్ – ఏటూరునాగారం రహదారి మణుగూరు మీదుగా రూ. 68.93 కోట్లుతో మొండికుంట, అశ్వాపురం, మణుగూరు, జనంపేట, దుగినేపల్లి మీదుగా సుమారు 58 కి.మీ మేర రహదారి అభివృద్ధి చేపట్టనున్నారని అత్యవసర మరమ్మతులకు ప్రత్యేక నిధులు రూ. 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. 2025-26 నాన్‌ప్లాన్ నిధుల కింద కిలోమీటర్ 36/4 నుంచి 50/0 వరకు తక్షణ మరమ్మతుల కోసం రూ. 50 లక్షలు మంజూరు వచ్చాయని అన్నారు. ఇక రహదారుల అభివృద్ధితో నియోజకవర్గ ముఖచిత్రం మారనుందని ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గం లోని రోడ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం పట్ల ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డికి,ముగ్గురు మంత్రులకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా తీసుకున్న ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ పనులు త్వరలోనే ప్రారంభం కానుండడంతో పాటు వీటి ద్వారా నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణం మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు

- మణుగూరులో టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏ డీ ఈ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**
ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో టీఎస్ఎన్‌పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ కార్యాలయ నూతన భవనం ప్రారంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూనూతన భవనం ప్రారంభంతో మణుగూరు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం మరింత వేగంగా, సులభంగా జరిగే అవకాశం ఏర్పడిందన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారుల సమన్వయంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. అనంతరం టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మహేందర్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో రూ.50 లక్షల నిధులు మంజూరై, మణుగూరు మండలంలో టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏడీఈ (ఏడీఈ) కార్యాలయం, ఎలక్ట్రికల్ రెవెన్యూ విభాగ కార్యాలయం,కు సంబంధించిన నూతన భవనాలను అధికారికంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యాలయాల ప్రారంభంతో విద్యుత్ వినియోగదారుల బిల్లింగ్, అకౌంట్స్, సాంకేతిక సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ఇకపై ఒకే చోట త్వరిత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎన్‌పీడీసీఎల్ డీఈ జీవన్ కుమార్, ఏఎస్వో శ్రీధర్, ఏడీఈ ఉమా మహేశ్వరరావు, ఏఏవో సత్యనారాయణ, ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్, రెవెన్యూ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం తహసీల్దార్‌గా ఐఏయస్ సౌరబ్ శర్మ



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**
అశ్వాపురం మండల తహసీల్దార్ గా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చ్ 1 వ తారీకు వరకు ఆయన అశ్వాపురం లో బాధ్యతలు తీసుకున్నారు.ఈ నెల రోజులు అశ్వాపురం మండలం తహసీల్దార్ గా ఆయన పరిపాలన చేయనున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రత్యేకంగా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.క్షేత్ర స్థాయిలో తహశీల్దార్ బాధ్యతలు చేపట్టడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు.ఆయనకు అశ్వాపురం తహసీల్దార్ మణిధర్,డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరరావు, ఆర్ ఐ లీలావతి,యు డి సి కనక లక్ష్మి గ్రా.జిపిఓ లు స్వాగతం పలికారు.




## పరిపాలనలో అందరూ సమానమే

- కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి
- మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**



మొండికుంట గ్రామ పంచాయతీ లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించిన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డును తొలగించిన సర్పంచ్ మర్రి సంధ్య. గ్రామపంచాయతీలో మొండికుంట సర్పంచ్ మరియు సంధ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్నటువంటి వ్యాపార సముదాయాలను ఆక్రమించకుండా గ్రామపంచాయతీ పాలకవర్గ సహకారంతో వ్యాపారస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారందరి అనుమతితో ఆక్రమణలకు కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సమక్షంలో హద్దులు నియమించారు. ఈ పరిధి దాటి బయటకు వచ్చిన ఎవరిని ఉపేక్షి ంచేది లేదని గ్రామపంచాయతీ పాలకవర్గం వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఫిబ్రవరి ఒకటో తారీకు వరకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా నిర్ణయించిన హద్దుల మేరకు ఆక్రమణలు తొలగించి వ్యాపారాలను నిర్వహించుకోవాలని గతంలోనే తెలియజేశారు. సోమవారం హద్దులు దాటి బయట ఉన్న బోర్డులను జెసిబి సహకారంతో వ్యాపారస్తులు అనుమతితో తీసివేశారు.అదే క్రమంలో తను ఏదైతే పార్టీ బి ఆర్ ఎస్ మద్దతుతో గెలిచామో ఆ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా గ్రామ ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బోర్డును కూడా తీసివేశారు. పరిపాలనలో అందరూ సమానమేనని ఎక్కడ రాజీ పడబోమని, అందరూ కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి అని,ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## మండల స్థాయి సిఎం కప్ క్రీడలు ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి02:**
సోమవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్ మిట్టగూడెం లోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ క్రీడల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడి, విజయం-పరాజయాలను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత మరింత బలపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి,స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,క్రీడా నిర్వాహకులు, కోచ్‌లు,పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం రంగంలోకి దిగిన ఎమ్మెల్యే...

– సత్తుపల్లిలో ఇరు పార్టీల ప్రచారంతో నెలకొన్న ఎన్నికల సందడి..

సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీకి ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగుతుండటంతో అధికార కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు చెందిన వారు తమ అభ్యర్థుల విజయం కోసం ఎత్తుకు పై ఎత్తు వేసి ప్రచారాన్ని వీధుల్లో ప్రారంభించారు. నాలుగోసారి జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీల్లో 23 వార్డులో నామినేషన్ల ప్రక్రియ 30వ తేదీకి ముగిసే నాటికి ఇరు పార్టీలకు చెందినవారు ఒక్కొక్క వార్డుకి ఇద్దరు కు పైగా ఉండగా నామినేషన్ లో దాఖలు చేసి ఉండగా పార్టీ పరంగా జరుగుతున్నా ఈ ఎన్నికల్లో బీఫారం అయ పార్టీలు ఎవరికి ఇస్తే ఆ అభ్యర్థి పార్టీ పరంగా ఫైనల్ కానున్నారు. అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఆశావాకులను గత మూడు రోజులుగా భూజ్జ గింపులతో వేసిన నామినేషన్లు విత్ డ్రా చేసుకోవటానికి చివరి కొలిక్కి వచ్చినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మంగళవారం తుది జాబితా విడుదల చేయనున్నాయి.

– రంగంలోకి దిగిన ఎమ్మెల్యే...

మున్సిపాలిటీలోని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మట్టా ప్రసాదు గెలుపు కోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రంగంలోకి దిగి తనదైన శైలిలో ఇంటింటికి తిరుగుతూ ఉండమ్మా బొట్టు పెడతా హస్తం గుర్తుకు ఓటేయండి అంటూ మహిళా మణులకు నుదుట బొట్టుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి పథకాలు అందిస్తున్నందున హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు గెలుపు కోసం కృషి చేస్తున్నారు. అలాగే రెండో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా నాయుడు రాధిక ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో వీధుల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తు మీద ఓటు వేసి గెలిపిస్తే మిగిలిపోయిన మరిన్ని పనులు వీధుల్లో చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ ఓట్లు అడుగుతున్నారు.



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో రెండో వార్డు 14వ వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ









చేస్తున్న సతిపతులు కూసం పూడి మాధవి, కూసం పూడి మహేష్ లు తమ ప్రభుత్వ కాలంలో కోట్లాది రూపాయలు హెచ్చించి పట్టణంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని తమను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లకు వివరిస్తూ సతీపతులు ప్రచారం చేస్తున్నారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర సతీమణి కొత్తూరు తులసి 17వ వార్డులో బిఆర్ఎస్ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా గత కెసిఆర్ ప్రభుత్వంలో పట్టణంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ తమను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రసారాన్ని కొనసాగిస్తున్నారు.



## పోలింగ్ స్టాఫ్ (పిఓ)ల శిక్షణ కార్యక్రమం

**కల్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ (పిఓ)ల శిక్షణ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ హై స్కూల్లో పోలింగ్ ఆఫీసర్లు (పీఓలు), ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు, బాధ్యతలు, సూచనలు, సలహాలు అందించారు.ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు, ఓటర్లకు సహాయం, రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై సబ్ కలెక్టర్ వివరంగా చర్చించారు. మాస్టర్ ట్రైనీ (టి ఓ టి)ల ద్వారా 41 మంది పి ఓ లకు శిక్షణ అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతిరావు, ఎమ్మార్వో



సాంబశివుడు, మాస్టర్ ట్రైనిస్ మురళి మోహన్, చెన్నకేశవ రెడ్డి, సత్యం, ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు రేగా కాంతారావు

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదివారం మణుగూరు పట్టణంలో నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు పై నోటి దురుసు మాటలకు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన రేగా కాంతారావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేనిపక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీకే మోసం చేసిన ఘనత రేగ కాంతారావుదని దుయ్యబట్టారు. అనంతరం పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి మాట్లాడుతూ మతిభ్రమించి రేగా కాంతారావు మాట్లాడుతున్నాడని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీని కాలుతో తన్ని బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన వ్యక్తి ఇప్పుడు నీతులు మాట్లాడడం అవివేకమని అన్నారు. నోరు ఉందని కాంగ్రెస్ నాయకులను బూతులు తిడితే చూస్తూ ఊరుకోమని మహిళా కాంగ్రెస్





నాయకులు చీపుర్లతో తరిమి తరిమి కొడతారని మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీలో చేరి కబ్జాలు, అక్రమాలు అవినీతి సంపదతో విర్రవీగుతు కాంగ్రెస్ పార్టీ తో పెట్టుకుంటే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన నోటి దురుసు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుగుణ, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, ఇందిరమ్మ కమిటీ నెంబర్ చోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, మహమ్మద్ పాషా, హుస్సేన్, పాల్గొన్నారు.





ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మున్సిపల్ వార్డుల్లో బిజెపి జెండా ఎగురవేయాలి...

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



ఇల్లందు బీజేపీ పట్టణ మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో 18 మంది బీజేపీ అభ్యర్థులకు బి ఫారం లు అందజేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమానికి జిల్లా సంస్థాగత ఇంచార్జ్ డా: విజయ చంద్రారెడ్డి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వక్కలంక సుబ్రహ్మణ్యం ,జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. విజయ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, 18 మంది అభ్యర్థులు విజయం సాధించాలని,కేంద్రప్రభుత్వం ఇస్తున్న 15 ఫైనాన్స్ నిధుల కొరకే అని కాబట్టి మున్సిపల్ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు కేవలం బీజేపీ కి మాత్రమే ఉందని,పేద ప్రజలు ప్రతిరోజూ తినే బియ్యం,వండుకునే గ్యాస్,నుండి వీధి లైట్లు, సిసి రోడ్లు మొదలుకొని మరణించిన వారి చివరి అంత్యక్రియలు జరిగే వైకుంఠ దామాలు కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిధులతోనే ఏర్పాటయినందున బీజేపీ కే ప్రజలు ఓటేయాలని కోరారు.బీజేపీ నీ గెలిపిస్తే బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ద్వారా కొత్త గనులు,అదే విధంగా ఇల్లందు కు ప్యాసింజర్ రైలు తెప్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఏదైనా కేంద్రప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,ఇక అధికారం లేని బి ఆర్ ఎస్ తో అసలు ఉపయోగమే ఉండదని అంటూ మేం చెప్పిన విషయాలు అబద్ధమైతే ఎవరైనా ఈ ప్రభుత్వ చాలెంజ్ చేస్తే నిరూపించడానికి సిద్ధమని బీజేపీ గెలుపు,ఇల్లందు అభివృద్ధికి మలుపు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య,నియోజకవర్గ కన్వీనర్ గోపి కృష్ణ,రాష్ట్ర గిరిజన మోర్చ నాయకులు భుక్య శ్రీను,జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ దోమల మహేశ్వర్, కో కన్వీనర్లు. సేనాపతి మురళీ కృష్ణ, రేవల్ల సందీప్ లు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- కుసునూరి లక్ష్మి

కల్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్, ఆదేశాలతో కల్లూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్ర రావు సహకారంతో మాకు 13 వార్డ్ కౌన్సిలర్ గా మాకు అవకాశం ఇచ్చినందుకు వార్డు సభ్యులకు అభివృద్ధి చేసి వారికి నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయుటకు మేము నిర్ణయించుకున్నాము కావున మన వార్డు అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నియు మన వార్డు సభ్యులకు అందే విధంగా మేము కృషి చేస్తామని కౌన్సిలర్ కుసునూరు లక్ష్మి ృ నాగేశ్వరరావు వార్డు సభ్యులకు తెలియజేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపు మార్గంలో ముందుకు సాగుతున్నారు. వార్డు సభ్యులందరూ మాకు ఆశీర్వదించగలరని ప్రాదేయపడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు ప్రచారంలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.



# సంక్షేమ పథకాలకు కేటాయింపులు కుదింపు

### పారిశ్రామిక వేత్తలకు లాభాలు కట్టబెట్టే బడ్జెట్

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్


*దమ్మపేట. ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులు, పేదలు, రైతులు. వ్యవసాయ కూలీలు ఇతర సామాజిక తరగతులకు సంబంధించి ఉన్న అన్ని సంక్షేమ పథకాలకు కేటాయింపులు తగ్గించి పారిశ్రామికవేత్తలకు లాభాలు కట్టబెట్టే విధంగా బడ్జెట్ ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల




అర్జున్ అన్నారు. సోమవారం జిసిసి వర్కర్స్ యూనియన్ సమావేశం రమేష్ అధ్యక్షతన స్థానిక జిసిసి గోడౌన్ లో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన, కనీస వేతనాలు పెంపు, అసంఘటితరంగ కార్మికులకు స్కీం వర్కర్‌లు అయిన ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం వర్కర్‌లకు పిఎఫ్, ఇఎసఐ పెన్షన్ లాంటి వాటి అమలుపై ప్రస్తావనలేదని విమర్శించారు. కార్మిక వర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ ల రద్దుకై, కనీస వేతనం రూ.26 వేలు, స్కీం వర్కర్‌లను కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటితరంగా కార్మికుల సంక్షేమ బోర్డు వంటి అంశాలను ఈ బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్యని అన్నారు. లేబర్ కోడ్ అమలు వల్ల నష్టపోయే కార్మికుల గురించి పట్టించుకోలేదని ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, ఏసు, బాలాజీ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జాబ్ కార్డులు పంపిణీ

*దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు స్థానిక సర్పంచ్




పగడాల రమాదేవి!!రాంబాబుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాబ్ కార్డులు పంపిణీ చేస్తూ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, రమేష్, వెంకట్, లీల తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జబర్దస్త్ టీమ్

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జబర్దస్ట్ టీమ్ సందడి చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న కొట్ట నాగ సునీత విజయాన్ని కాక్షి స్తూ సోమవారం జబర్దస్త్ ఫేమ్ నవీన్ అలియాస్ జూనియర్ రాఘవేంద్రరావు, చిట్టిబాబులు పాల్గొన్నారు. ఈక్రమంలో వారు ఓటర్లను కలుసుకొని సునీతకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే జారెను కలిసిన ఎపి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ సోమవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది.



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని ఇద్దరు నాయకులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం, వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సంస్థల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల సాధికారతకు కట్టుబడి ఉందని, అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం మహిళా కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా నాయకత్వం బలపడితే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంద్రకోట ఉదయ్ కుమార్ గెలుపు కోసం ఎమ్మెల్యే





జారె ఆదినారాయణ సోమవారం వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రజలు రోజూ చేసే పనుల్లో పాల్గొంటూ వారితో మమేకమై మాట్లాడారు. ప్రజల సమస్యలు వారి అవసరాలను అడిగి తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల జీవితంలో భాగస్వామ్యం అవుతూ చేసిన ఈ వినూత్న ప్రచారానికి వార్డు ప్రజలు మంచి స్పందన తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంద్రకోట ఉదయ్ కుమార్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు.

## 13వ వార్డు బిజెపి అభ్యర్థి విన్నూత్న ప్రచారం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపాల్టీలోని 13వ వార్డు కౌన్సిల్ అభ్యర్థిగా బిజెపి నుండి పోటీచేస్తున్న కుమార్‌రాజ విన్నూత్నంగా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. ఈ రోజు నేను మీ ముందుకు నాయకుడిగా కాదు మీ బిడ్డగా వచ్చాను. ఒక అమ్మగా మీకు తెలుసు ఇంటి సమస్య ఎంత పెద్ద భారమో నీటి కష్టం ఎంత బాధో పిల్లల భవిష్యత్తు కోసం రాత్రిళ్ల నిద్రపోని మీ మనసు ఏంటో అలాంటి బాధలే నన్ను ఈ రోజు మీ ముందుకు తెచ్చాయి. నా



దగ్గర డబ్బు లేదు అమ్మలారా పోస్టర్లు పెట్టే శక్తి లేదు వాహనాలు తిరిగే సత్తా లేదు కానీ నా దగ్గర మీ కష్టాలు ఉన్నాయి మీ కన్నీళ్లు ఉన్నాయి మీ ఆశీర్వాదం కావాలి నేను గెలిచినా ఓడిపోయినా మీ గడప దాటే మనిషిగా మీ మాట వినే మనిషిగా ఉండిపోతాను. ఈ ఎన్నికల్లో డబ్బు మాట వినకండి మీ మనసు మాట వినండి! కమలం గుర్తుకు ఓటు వేయండి అమ్మలారా అంటూ ప్రచారం చేస్తున్నారు.




## అనారోగ్య బాధితులకు ఉచిత ఆటో సర్వీస్

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీలో 5 గ్రామాల అనారోగ్య బాధితులకు ప్రతి సోమవారం ఉచిత ఆటో సర్వీస్ ను జగ్గారం సర్పంచ్ వంక జానకిరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్ వాడే రామ్మూర్తి, సోయం వసంతరావు, ఆర్ మహేష్



సభ్యుల సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలో లోని ఐదు గ్రామాల వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, అనారోగ్య బాధితులకు ప్రతి సోమవారం ఆయా గ్రామాల నుంచి పట్వారిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తీసుకువచ్చి, తిరిగి వారి గమ్యస్థానాలలో వదిలి రావడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఆటో కొరకు 957395456 9, 9666 547814 ఫోన్ నెంబర్ల ద్వారా ఆటో డ్రైవర్లు సున్నం భద్రం, వగ్గేల రామకృష్ణాలను సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సోయం వెంకటేశ్వరరావు, మల్లారావు, జోగారావు, సోయం భద్రం, వెంకటమ్మ, తిరుపతిరావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర పోస్టర్ ఆవిష్కరణ..

*కూసుమంచి, ఫిబ్రవరి2 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలకేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 15న నిర్వహించనున్న మూడురోజుల జాతర మహోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఆలయప్రాంగణంలో ఈవో కే శ్రీకాంత్, మండల అధికారులసమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ పునర్ నిర్మాణ కర్త సాధువీర ప్రతాప్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్, మండల వైద్యాధికారి సాయికుమార్, ఇతర శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, వైస్ సర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాముని శ్రీకాంత్ మాట్లాడుతూ జాతర నిర్వహణ సన్నాహక సమావేశం సందర్భంగా మండలంలోని అధికారులందరినీ సమన్వయం చేసుకుని ఈ నెల జరగనున్న శివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతోనే విజయవంతం అవుతుందని అందుకు తమతమ సిబ్బందిని కేటాయించి భక్తులకు ఏ రకమైన ఇబ్బందులు రాకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. అనంతరం జాతర ఉత్సవానికి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## పైపులైన్లు మరమ్మత్తు చేసిన పంచాయతీ

*కారేపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీలో నీటి సరఫరా మెరుగుపరిచే క్రమంలో రావోజి తండ గ్రామపంచాయతీ పాలకవర్గం పైప్ లైన్ మరమ్మతులు సోమవారం చేపట్టారు. గతంలో వేసిన పైపులైన్ల లీకేజీతో నీటి సరఫరాకు తరచుగా



అంతరాయం కలుగుతుంది. దీంతో, రెండు చోట్ల పైప్ లైన్ రిపేర్లు, మల్లన్న గూడెం గ్రామంలో రెండు చోట్ల జెసిబి ద్వారా గుంటలు, తీయించి, నూతనంగా పైపులు కొనుగోలు చేసి మరమ్మతులు పూర్తి చేశారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ మునియా తండాలో, ట్యాంక్ దగ్గర నుండి, పొలాల వరకు, జెసిబి తో రెండువైపులా, పిచ్చి మొక్కలు తొలగించినట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు, గ్రామ, వార్డ్ నెంబరు,పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, సీపీఎం,సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే చంద్రావతి వైరా లో ముమ్మరంగా ప్రచారం**

*వైరా టౌన్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్,సిపిఎం పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుని కాంక్షిస్తూ సోమవారం వైరా మాజీ శాసన సభ్యురాల బానోత్ చంద్రావతి అ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. 5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి అయిన కట్ట స్వరూప రాణి విజయాన్ని



కాంక్షిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించారు, 6 వార్డులో సిపిఎం అభ్యర్థి మాదినేని రజిని విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు,5 వార్డు లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయాన్ని కాంక్షిస్తూ చంద్రావతి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ చంద్రవతి మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఎం,సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థులను వారి గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు, కేసీఆర్ పాలనలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు , రైతులు సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పని చేశారని ఆమె గుర్తు చేశారు.మళ్లీ ప్రజలు రాష్ట్రంలో కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో అవార్డు సభ్యులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ నెల 12వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం తల్లాడ మండల కేంద్రంలో సమ్మె గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్. రామకృష్ణ, సీహెచ్. రాఘవ, వెంకటేశ్వర్లు, చిన్న సైదులు, పెద్ద సైదులు, ఉమా మహేష్, నాగయ్య, వెంకటేశ్వర్లు,



## మండల స్థాయి గ్రీవెన్స్ డే కి అధికారుల నిరక్ష్యం.

*ఏన్కూరు, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త :*

ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ ఆదేశాల కొరకు ప్రతి సోమవారం స్థానిక మం డల తహసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గ్రీవెన్స్ డే ని ర్వహణ జరుగుతున్నది.అర్జీదారులు తమ సమస్యలను వినిపించేందుకు వచ్చే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుంది.మండలంలో జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి తహసిల్దార్ తో పాటు అన్ని శాఖల అధికా



రులు కచ్చితంగా హాజరు కావాల్సిందే! ఈ మేరకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సం గతి తెలిసిందే.ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ఏన్కూరులోని తహసిల్దా ర్ కార్యాలయంలో జరుగు గ్రీవెన్స్ డే కార్యక్ర మంలో కొన్ని శాఖల అధికారు లు మాత్రమే హాజరు అవుతున్నారు.మిగతా శాఖ అధికారులు హాజరు కా కుండా ఏం చేస్తున్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని స్థానికులు కోరుతు న్నారు.ఎప్పుడు కూడా పూర్తిస్థాయిలో గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అధికారులు హాజరు కాకుండా నిరక్ష్యం వహిస్తున్నారు.దీనిపై జిల్లా అధికారులు గైర్హాజరైన శాఖల అధికారుల పై సరియైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే..గ్రీవెన్స్ డే కార్య క్ర మానికి హాజరుకాని ఆ శాఖ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రీవెన్స్ డే కి పూర్తి స్థాయిలో అధికారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాల ని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎన్ టి ఆర్ విగ్రహాలను పాత గోనె బస్తాలతో మూయించిన కమీషనర్ దుచ్చర్య కు టి డి పి నిరసన

*వైరా టౌన్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికల కోడ్ దృష్ట్యా జాతీయ,ప్రాంతీయ పార్టీల నాయకుల విగ్రహాలను,జెండా దిమ్మెలను, స్తూపాలను కనిపించకుండా ఉంచటం సహజమే అయినప్పటికీ మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహాలను పాత గోనె బస్తాలతో మూయించి అవమాన పరిచిన వైరా మున్సిపల్ కమీషనర్ యు. గురులింగం దుచ్చర్యను తెలుగు దేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. సోమవారం టి డి పి శ్రేణులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కమీషనర్ యు. గురులింగం కు వ్యతిరేకంగా నిలదీస్తూ ధర్నా నిర్వహించారు. ఎన్ టి ఆర్,ఇతర జాతీయ ప్రాంతీయ నాయకుల విగ్రహాలను కమీషనర్ అవమానపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్ ఐ పి. రామారావు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని టి డి పి నాయకులను శాంతింపజేశారు. ఎస్ ఐ రామారావు కమీషనర్ యు. గురులింగం తో మాట్లాడి విగ్రహాలను పాత గోనె బస్తాలతో మూసి వెయ్యటం సరికాదని వెంటనే వాటిని తొలగించి ప్రక్షాళన చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా టి డి పి నియోజక వర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు మాట్లాడుతూ కమీషనర్ విగ్రహాలను అవమాన పరచటం కాదని మొత్తం తెలుగు జాతిని అవమాన పరిచినట్లు భావిస్తున్నామని, కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, నాయకులు సురేంద్ర, రామారావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ సీటు సాధించిన గ్రామీణ వైద్యుని కుమారుడు.

*కొణిజర్ల ఫిబ్రవరి 02 ప్రభాత వార్త:*

మండల పరిధిలో లాలాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు గండమాల దేవరాజు జయలక్ష్మి ల ద్వితీయ కుమారుడు గండమాల అభినయ కుమార్ నీట్ లో వైద్య విద్య డాక్టర్ సీటు సాధించడంతో కుటుంబ



సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడిజిల్లాలు అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు ఆదేశాల మేరకు గ్రామీణ వైద్యుని కుటుంబాన్ని సోమవారం నాడు సన్మానించి, వైద్య సీటు సాధించిన అభినయ కుమార్ ను ఆశీర్వదించి,భవిష్యత్తులో గొప్ప వైద్యునిగా ఎదిగి మంచి పేరుతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కొణిజర్ల మండలం అధ్యక్షులు, కార్యదర్శులు సున్నం రామారావు, బ్రహ్మం,సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండ మణికుమార్, దాసరి శ్రీనివాస్, నాగేశ్వరావు, మోదుగు సుధాకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సురేష్ మృతికి సంతాపం

*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

తల్లాడలోని ఓ దినపత్రికకు విలేకరిగా పనిచేస్తున్న అద్దంకి సురేష్ (38) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. నిన్నటి వరకు మిత్రులతో కలిసి సరదాగా గడిపిన సురేష్ గుండెపోటుతో మృతిచెందడంతో స్వగ్రామమైన మల్లారం లో విషాదం అలుముకుంది. ఎంతో సౌమ్యుడిగా పేరున్న సురేష్ గత నాలుగు సంవత్సరాల నుండి ఓ దినపత్రికలో పనిచేస్తున్నారు. సురేష్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**నివాళులు...**

సురేష్ మరణ వార్త తెలియగానే టియూడబ్ల్యూజే (ఐజేయూ) తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి. బహదూర్, డి.సీతారాములు, గౌరవ అధ్యక్షులు టికె.ప్రసన్నన్, దాసరి శ్రీనివాసరావు, విజయ్, గొడ్ల ప్రేమ్‌కుమార్, గొడ్ల నరసింహారావు, గొడ్ల బాబురావు, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి, పగిడిపల్లి లాజరు, ఇస్నేపల్లి శ్రీను, అద్దంకి ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐజేయూ తరఫున సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

**నాయకుల నివాళులు...**

సురేష్ మరణ వార్త తెలియగానే మల్లారం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, డి. రవీంద్ర, పగడాల లచ్చిరెడ్డి, దగ్గుల భద్రారెడ్డి, దగ్గుల వెంకట రెడ్డి నివాళులర్పించారు.



# కల్లూరు పంచాయతీకి 63 ఏళ్ల చరిత్ర...

- రాష్ట్రంలోనే అతిపెద్ద పంచాయతీ...
- తొలి పంచాయతీ సర్పంచ్‌గా లక్కినేని రామయ్య....
- ముగిసిన పంచాయితీ పాలన ఘట్టం....
- తొలి మున్సిపాలిటీగా ఏర్పడిన కల్లూరు...
- 20 వార్డులతో, 18,886 ఓటర్లు గల మున్సిపాలిటీకి 11న ఎన్నిక...



సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకుఅనుకూలంగా పాలన అందించాలని 62 ఏళ్ల పంచాయతీ పాలన కు స్వస్తి పలికి ప్రభుత్వంనూతనంగా కల్లూరుమున్సిపాలిటీని ప్రజలకు చేరోవలోకి తీసుకొచ్చింది. ఈ పంచాయతీలోమొదట ఏడు వార్డులతోప్రారంభమై అంచలంచలుగా 18 వార్డులుగా విస్తరించి 17వేల జనాభాతో, 12 వేల ఓట్లు కలిగి రాష్ట్రంలోని అతి పెద్ద పంచాయతీగా విస్తరించింది. ప్రస్తుతం పంచాయతీ నీ మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయమని ప్రజలు విజ్ఞప్తులు మేరకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితోగత ఎనిమిది నెలల క్రితం మున్సిపాలిటీగా చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా ఏర్పడిన ఈ మున్సిపాలిటీలో20 వార్డులతో18,886 ఓటర్లతో పాటు దాదాపు23 వేల జనాభా విస్తరించి ఉంది. దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రారంభమైన రెండేళ్లకే కల్లూరు పంచాయతీ కార్యాలయ నిర్మాణపనులు నాడు మొదలుపెట్టగా, ఈ కార్యాలయాన్ని అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ సర్దార్ జలగం వెంగళరావు1964 లో కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. 62 ఏళ్లపాటు స్థానిక పాలన అందించిన ఈ భవనం చిన్నచిన్న మరమ్మత్తులు మినహానేటికీచెక్కుచెదరకుండా ఈ భవనం ఉండటం విశేషం. మొదట గ్రామపంచాయతీ సర్పంచ్ గా లక్కినేని కుటుంబం నుంచి లక్కినేని రామయ్య తొలి సర్పంచ్ గా గెలిచి ప్రజలకు సేవలందించారు.

## - మున్సిపాలిటీలో 8 పంచాయతీలు విలీనం...

కల్లూరు గ్రామపంచాయతీ నుండి మేజర్ పంచాయతీ గా కొనసాగుతూన్న ఈ పంచాయతీ ని ప్రభుత్వం మున్సిపాలిటీగా అప్ గ్రేట్ చేయటంతో కల్లూరు పంచాయితీతోపాటు శివారు లోనిఏడు గ్రామపంచాయతీ లైన పుల్లయ్య బంజర, కప్పల బంధం , వాత్యా నాయక్ తండ, తూర్పులోకారం, పడమటలోకారం, కిష్టయ్య బంజర్, హోనుమా తండా, పంచాయతీలను విలీనం చేయటం జరిగింది. ఆర్థిక రాజకీయ, విద్యా ,వైద్య, సామాజిక రంగాల్లో దినదనాభివృద్ధి చెందుతున్న కల్లూరు ఎంతోప్రాముఖ్యత చెందింది. ఇదే మండలానికి చెందిన ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, జాతీయస్థాయిలో కేంద్రం ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న పొంగులేటి సుధాకర్ రెడ్డి ఇదే మండలానికి చెందటం మరో విశేషం. ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దున ఉన్న కల్లూరునాడు తెలంగాణ రాష్ట్రం కోసం తొలి మలి విడత ఉద్యమానికి కార్యాచరణకు నాంది పలికింది. నాటి కాకతీయుల కాలం నాటి కాలంలో ఈ ప్రాంతంలో జల వనరులు పుష్కలంగా ఏర్పాటు చేయటంతో పాటు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గాసర్దార్ జలగం వెంగళరావు కృషితో నాగార్జునసాగర్ కెనాల్ ఏర్పాటు చేయడంతో ఏడాదికి రెండు పంటలు పుష్కలంగా రైతులు పండిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కల్లూరును ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంలో కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ తో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, తో పాటు ప్రైవేట్ పరంగా విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాల లు కొనసాగుతూ ఉన్న కల్లూరు పట్టణం జాతీయ ప్రధాన రహదారి ఈ ప్రాంతం వైపు గా వెళుతుంది.

## - తొలి చైర్మన్ గిరి గిరిజనులకు...

కల్లూరు మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పాటు అవటంతో మున్సిపల్ చైర్మన్ గిరి ఎస్టి జనరల్ కు రిజర్వ్ చేశారు. 20 వార్డులతో, 18,886 ఓట్లతో కలిగి ఉన్న ఈ మున్సిపాలిటీకి తొలిసారిగా ఈనెల 11 వ తారీఖున జరగనున్న ఎన్నికలకు గిరిజన బిడ్డ చైర్మన్ పీఠం అధిరోహించనుంది.

# కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా... సిపిఐ అభ్యర్థి దామాల దయాకర్‌ను గెలిపించండి

కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:

ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామల దయాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఫారం ఇచ్చిన సందర్భంగా సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు కష్టజీవుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కల్లూరు తో పాటు ఏడు గ్రామపంచాయతీలు కలిసి నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని పారిశుద్ధం డ్రైనేజీ తదితర అనేక సమస్యలు తీష్టవేశాయని అన్నారు. పరిపాలన సిబ్బంది పారిశుధ్యం కార్మికుల కొరత ఉందని, ఇప్పటికే కార్మికులు ఆరు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల,ప్రజల స్థానిక అభివృద్ధి సమస్యలపై అవగాహన కలిగిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామాల దయాకర్ ని గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గడచిన అసెంబ్లీ పార్లమెంటు



ఎన్నికలలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించిందని ఈ ఎన్నికల్లోనూ కలిసి పని చేయాలని ప్రయత్నించామన్నారు. కాంగ్రెస్ నుండి సానుకూల స్పందన లేకపోవడంతో ఒంటరిగానే సిపిఐ ఒక స్థానంలో పోటీ చేస్తున్నదని అవార్డులో స్థానిక కాంగ్రెస్ వాదులు ప్రజాస్వామిక వాదులు సిపిఐ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, అభ్యర్థి దామల దయాకర్, ఎఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల సంఘం జిల్లా నేత లక్ష్మయ్యకు ఘన నివాళులు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:

మండల పరిధిలోని అటవీ ప్రాంత సరిహద్దు నల్లబండబోడు గ్రామానికి చెందిన గ్రామీణ పేదల సంఘం జిల్లా నేత, ఆదివాసీ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత బచ్చుల లక్ష్మయ్య కొద్ది రోజుల క్రితం కన్నుమూశారు. ఆయన దశదిన కార్యక్రమం స్వగ్రామం నల్లబండబోడు గ్రామంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు ఆదివాసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ నిరుపేద కుటుంబంలో జన్మించిన లక్ష్మయ్య నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని అన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు గ్రామీణ పేదల సంఘం జిల్లా నేతగా పేదల పక్షాన ఆయన పోరాడారని అన్నారు. గ్రామ అభివృద్ధికి కూడా ఆయన తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. లక్ష్మయ్య కుటుంబానికి నాయకులు సంతాప, సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు, చాంద్ పాషా, కొమరం భీమ్ ఫౌండేషన్ నాయకులు సొడె శ్రీరామ్, కాలం నరసింహారావు, పూనెం హనుమంతరావు, పూనెం సూరయ్య, మడి రవి, మలకం వీరభద్రం, ఇరుప రామారావు, తాటి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు మలకం వీరభద్రం, సిద్దిబోయిన రామ్మూర్తి, బానోతు హరిలాల్, సిద్దిబోయిన మోహన్, జూలూరుపాడు సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు తంబర్ల పుల్లారావు, సంయుక్త కార్యదర్శి నల్లగట్ల దిలీప్ కుమార్, సహాయ కార్యదర్శి ఉసికల రమేష్, కోశాధికారి షేక్ బుడెన్ పాషా, గౌరవాధ్యక్షులు సబ్బతి శివమూర్తి, గుండా సత్యనారాయణ, సంఘం నాగరాజు, గౌరవ సలహాదారులు పెండ్యాల విజయ భాస్కర్, బండి సత్యనారాయణ, బాపట్ల మురళి, అన్నవరపు జశ్వంత్, కాసిమళ్ల సురేష్, గోగుల వెంకటేశ్వర్లు పలువురు నివాళులర్పించారు.




# ఈనెల 12 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు...

సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



కార్మిక వ్యతిరేక, యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సత్తుపల్లిలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పివో, ఎస్ఓ, జనరల్ మేనేజర్లకు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బి మధు,అమర్లపూడి శరత్, సివై పుల్లయ్య, నాగుల్ మీరా మాట్లాడుతూ, శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను అమలులోకి తెస్తూ, సింగరేణిలో కూడా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు పెంచడంలో కార్మిక చట్టాలను అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నదనీ వారు విమర్శించారు. సింగరేణి సంస్థ అంగీకరించిన అంశాలను కూడా అమలు చేయడంలో జాప్యం చేస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ల ఆధ్వర్యంలో జనవరి 9న ఢిల్లీలో జరిగిన కార్మికుల జాతీయ కన్వెన్షన్ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిందని వారు తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో సింగరేణిలో పనిచేసే అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు కూడా పాల్గొనాలని వారు కోరారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని సెక్షన్ 22సబ్ సెక్షన్ ఒకటిని అనుసరించి,ఈ సమ్మె నోటీసు జారి చేస్తున్నామని, కార్మికులు ఆలోచించి సమ్మెను జయప్రదం చేయాలని మధు, శరత్, పుల్లయ్య, నాగుల మీరాలు కోరారు.

# ఈనెల 21 నుంచి వెంకటేశ్వర స్వామివార్షికబ్రహ్మోత్సవాలు

- ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రం ఇచ్చిన కమిటీ బాధ్యులు...

సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధమ వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 21 శనివారం నుండి 26వ తేదీ గురువారం వరకు నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి దయానంద్ ని సోమవారంఆలయ కమిటీ సభ్యులు కలిసి కరపత్రం ఇచ్చి ఆహ్వానించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్ ఆచార్యులు గాదె నాగు, రాగాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*

ప్రతీ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీని ఆయన సందర్శించారు. చెత్తచెదారం కలిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పారిశుద్ధం పనుల పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం క్షేత్ర స్థాయిలో దగ్గర ఉండి చెత్త



ను తొలిగించే పనులను ఆయన పర్యవేక్షి ంచారు. ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో డిపిఒ రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధం పనుల పట్ల గ్రామ పంచాయతీ సిబ్బంది నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. ప్రతీ పంచాయతీ లో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దోమల నివారణ కు ఫాగింగ్ తప్పనిసరిగా చేయించాలని చెప్పారు. పంచాయతీలలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామాలలో మంగళవారం నుంచి సర్వే చేపట్టనున్నట్లు చెప్పారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు మొదటి విడతలో 190 మందికి శిక్షణ అందించినట్లు చెప్పారు. మంగళవారం నుంచి జరగాల్సిన రెండో విడసర్పంచ్ ల శిక్షణ మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. తిరిగి ఈనెల 17వ తేదీ నుంచి రెండవ విడత సర్పంచుల శిక్షణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 571 పంచాయతీలలో 5,300 మంది వార్డు సభ్యులకు ఈ నెల 20 నుంచి ఆయా మండల స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 48 శాతం పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

## రావెళ్ళ సత్యం ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి రావెళ్ల సత్యం ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు అమరజీవి రావెళ్ళ సత్యనారాయణ 41వ వర్ధంతిని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు రామారావు, మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు,కోడూరి వెంకటాచారి, రావెళ్ళ సుదర్శన్ రావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, డేగల వెంకటేశ్వరరావు, వల్లంచెట్ల భాస్కరరావు, తెల్లమేకల శేషుబాబు, ఏటుకూరి వెంకటనారాయణ, ఎడవల్లి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గైగొళ్ళపల్లిలో మెగా వైద్య శిబిరం..

### బానోత్ వెంకటేష్ ఆధ్వర్యంలో 4 వేల మందికి వైద్య సేవలు

*కూసుమంచి, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం గైగోళ్ళపల్లి గ్రామంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష ్యంగా బానోత్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. ఖమ్మం జిల్లా చివర దూరప్రాంత గ్రామాలు, తండాల్లో నివసించే ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఉమ్మడి గైగోళ్ళపల్లికి గ్రామ పంచాయతీ కి చెందిన లాల్సింగ్ తండా, సంధ్యా తండాల గ్రామ పంచాయతీల తో గ్రామాలతోపాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన సుమారు 5,000 మంది ప్రజలు వినియోగించుకున్నారు. ఉదయం నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలిరావడంతో గైగోళ్ళపల్లి గ్రామం సందడిగా మారింది. ఖమ్మం పట్టణానికి చెందిన 15 మంది ప్రముఖ



వైద్యులు, డాక్టర్ కోట ప్రవీణ్, డాక్టర్ పారా ఉషా, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, డాక్టర్ జాబిశెట్టి రేణుక, డాక్టర్ అన్వర్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శశాంఖ, డాక్టర్ రవికుమార్, తో పాటూ వివిధ రకాల డాక్టర్లు ఈ శిబిరంలో పాల్గొని సేవలందించారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి, దంత, ఎముకల వ్యాధులు, చర్మ వ్యాధులు, మహిళా ఆరోగ్య సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రోగులకు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు, అధిక చికిత్స అవసరమైన వారిని సేవలు అందుం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు పారా నాగేశ్వరరావు, పారా శ్రీనివాసరావు హాజరై శిబిరాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరత వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సేవా భావంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు బానోత్ వెంకటేష్ వారు అభినందించారు. ఈ శిబిరాన్ని క్రమబద్ధంగా నిర్వహించేందుకు, వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. నిర్వాహకులు, వాలంటీర్లు, స్థానిక యువత సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి గందరగోళం లేకుండా వైద్య సేవలు అందించగలిగారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, వైద్య ఖర్చుల భారం తగ్గించిందని గ్రామస్థులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని, తండా ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. ఈ గైగోళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అనూష సైదులు, లాల్ సింగ్ తండా సర్పంచ్ సావిత్రి కోటేశ్వరరావు, తో పాటు ఈ కార్యక్రమంలో భూక్యా శంకర్, భూక్యా మంగ్యా, భూక్యా భీమా, భూక్యా సైదులు, బానోత్ సురేందర్, బానోత్ వీరన్న, భూక్యా కుమార్, బానోత్ దేవ్లీ, భూక్యా చందు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కందాళ కు కృతజ్ఞతలు తెలిపిన రాజారం బిఆర్ఎస్ గ్రామస్థులు...

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 02(ప్రభాత వార్త)*

తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కృషితో!!ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజిఎస్వై) క్రింద బోడియతండా నుండి, జూపెడ గ్రామం వరకు సుమారుగా రూ.10 కోట్లతో మంజూరు చేయించిన రోడ్డు పనులు 09శాతం పూర్తయి అంచనా వ్యయం తదితర కారణాలతో రాజారం గ్రామంలో పూర్తి కాలేదు. కందాళ ఉపేందర్ రెడ్డి పెండింగ్ లో వున్న ఈ పనికి బడ్జెట్ అంచనాలతో పాటు (నిధి) సమయం పొడిగించమని!!!ప్రతిపదనలు పంపగా, అవి నేటికీ ఆమోదం పొంది రాజారం గ్రామంలో పనులు తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కానీ రాజారం గ్రామంలో కానీ కందాళ హాయంలో చేసిన పనులు కాకుండా!!!కొత్త పనులు ఇంకా ఏమి పూర్తి కాలేదని వారు అభిప్రాయపడ్డారు, అలాగే! !బిఆర్ఎస్ శ్రేణులు కందా!!!ళకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## మంగాపురంతండా సర్పంచ్ ఔదార్యం


*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*



మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ అశోకరాణి ఔదార్యం నుచాటుకున్నారు. ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం లో గుమస్తాగా పని చేస్తున్న నాగరాజు మాతృమూర్తి సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ధీరావత్ అశోకరాణి చెరువుమాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమ్మిత్తం రూ.5 వేలను కుటుంబ సభ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల ప్రేమ జంట ను ఒక్కటి చేసిన రైతులు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*



మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహన్ రావు, భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేందుకు ఓ కూలీల ముఠా వచ్చారు. దాదాపు ఐదేళ్ల నుంచి గ్రామంకు వలస వచ్చి, 4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునేవారు. మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లడేవారు. ఇలా వచ్చిన గుంపులో ఓ జంట ప్రేమలో పడ్డారు. పూల్సింగ్ (24), ఆశా (19) అనే ఇరువురు గత మూడేళ్ల గా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోదరులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పించారు. వారి అంగీకారం తెలిపిన తరువాత కూలీల ముఠా మొత్తం తో చర్చించి అన్ని తామైన రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగా వారికళ్యాణం జరిపించారు. అందుకు అవసరమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతే కాదు ఈ వివాహాం కు గ్రామంలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సీపీఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు భాగం నరసింహారావు, మూడు శ్రీను తదితరులు పాల్గొని రైతు సోదరులను అభినందించారు.

# అశ్వారావుపేటకు అంతర్జాతీయ స్థాయి విద్య

**ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు**

**రూ.200 కోట్లు కేటాయించిన సర్కార్**

**ప్రతీ పేద విద్యార్థినీ విద్యార్థులకు ఇందులో ప్రవేశం**

**ప్రతిభ ఆధారంగా ఎడ్మిషన్లు**

**నాణ్యమైన ఆంగ్లబోధన**

**అత్యాధునిక టీచింగ్ కరికులం**

**జాతీయ రహదారిపై 100 ఎకరాల స్థల సేకరణ**




అశ్వారావుపేట/ప్రభాతవార్త

దశాబ్దాల కాలంగా నాణ్యమైన విద్యకోసం ఎటువెళ్ళాలో తెలియక.,వెళ్ళినా ఎన్ని లక్షలు ఖర్చు చేయాలో బోధపడక సతమతమవుతున్న అశ్వారావుపేట లాంటి మారుమూల ప్రాంతానికి అత్యాధునిక విద్యాలయం మంజూరైంది. ఎస్టి, ఎస్సి, బిసి, మైనారిటీస్, అలానే ఇతర పేద మధ్య తరగతి అగ్రవర్ణాల పిల్లల భవిష్యత్తుకి సంబంధించి ఇది చల్లని వార్త. దీన్ని యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ గా వ్యవహరిస్తారు. ఇందులో ప్రతిభ ఆధారంగా ఎడ్మిషన్లుంటాయి. అన్నితరగతుల పేద విద్యార్థినీ విద్యార్థులూ ఈ ప్రాంగణంలో తమ బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుత మానవాళి అవసరాలకనుగుణంగా రూపొందించబడిన అత్యాధునిక అంతర్జాతీయ విలువలతో కూడిన ఆంగ్ల బోధన ఉంటుందిందులో. అశ్వారావుపేట ఖమ్మం జాతీయ రహదారిపై పట్టణానికి అతి సమీపంలో ఈ కాంప్లెక్స్ కోసం 100 ఎకరాల స్థలాన్ని సమకూర్చగా.,గరిష్ఠంగా ఈ నిర్మాణానికి రూ.200 కోట్లను సర్కార్ మంజూరు ఇచ్చింది. జిఓఆర్టి నెంబర్: 96/27.05.2025 ద్వారా పాలనాపర అనుమతులు రాగా.,యుఓ నెంబర్: 30247875/36/ఎ1/ఇబిఎస్4/ఎస్ఈ..2025/ తేది:26.03.2025 ద్వారా ఆర్థిక శాఖ నిధులు విడుదల చేస్తూ ఆదేశాలివ్వడం సంతోషకర అంశం. స్టేట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ వారు కొద్దిరోజుల్లోనే భవన నిర్మాణ పనులు మొదలెట్టనున్నారు.

### సమగ్ర సౌకర్యాలతో ఆధునిక బోధన

ఈ ప్రతిష్ఠాత్మక విద్యా ప్రాంగణంలో సమగ్ర సౌకర్యాలతో (కాంప్రిహెన్సివ్ ఎమినిటీస్) కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యాబోధనకు అవసరమైన అన్ని హంగులూ ఉంటాయి. స్మార్ట్ తరగతి గదులు, ఆధునిక సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ గల లైబ్రరీలు, కరికులం, ఫిజికల్, ఒకేషనల్, ఆర్ట్స్, సాఫ్ట్స్కిల్స్, వీటితోపాటు ఇక్కడి రెసిడెన్షియల్లో విద్యనభ్యసించే పిల్లలకు సంపూర్ణపోషకాలతో కూడిన ఆహారం అందించడం, మెథొడాలజీ అండ్ డిజైన్, రీసెర్చ్ డిజైన్, సువిశాల సమావేశ మందిరాలు, ఇండోర్ స్టేడియం, అందుబాటులో సమస్త క్రీడా సామాగ్రి, ఇలాంటి హంగులన్నీ ఈ యంగిండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్లో పొదగబడి ఉంటాయి. దీనిపై అశ్వారావుపేట ఎంఎల్ఎ జారె ఆదినారాయణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తన హయాంలో ఇంతటి ప్రతిష్ఠాత్మక విద్యాలయాన్ని తీసుకురావడం తన అదృష్టమంటూ తనను నమ్మి అత్యధిక మెజారిటీతో ఎంఎల్ఎ గా గెలిపించిన ప్రజలందరి రుణం ఈవిధంగా తీర్చుకునే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉన్నదన్నారు.

# సైన్స్ ఫెయిర్ పేరుతో అక్రమ వసూళ్లు

**ప్రైవేట్ విద్యా సంస్థలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి బాదుడు**

**ఖర్చులకోసం కలెక్టర్ విడుదల చేసిన రూ.5 లక్షలకు కన్నం**

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:

జిల్లా విద్యాశాఖ ఇటీవల ఖమ్మం లోని ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ఇతర ముఖ్య అధికారులందరూ హాజరయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ప్రచారం నిర్వహించిన విద్యా శాఖ అధికారులు దీనికి సంబంధించిన వనరులను సమకూర్చుకొని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. కానీ విద్యాశాఖ అధికారులు ఇదే అదునుగా భావించి సైన్స్ ఫెయిర్ పెద్ద కార్యక్రమం అని ఖర్చు కూడా అదే స్థాయిలో ఉంటుందని జిల్లాలోని అనేక ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ హై స్కూల్స్ నిర్వాహకుల నుంచి పెద్ద ఎత్తున డబ్బు సమీకరించటం అంతటితో ఆగకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి కూడా వసూళ్లకు పాల్పడినట్లు తీవ్ర విమర్శలకు తాగిస్తున్నాయి.



సైన్స్ ఫెయిర్ కు అయ్యే ఖర్చు జిల్లా కలెక్టర్ ఐదు లక్షల రూపాయల చెక్కును విద్యాశాఖకు అందజేశారు. వాటితో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. కానీ కొందరు విద్యాశాఖ అధికారులు ఇదే ఆధునిక భావించి భోజనాల పేరుతో జిల్లాలోని వందలాది ప్రైవేటు పాఠశాలల నుంచి డబ్బు సమీకరించడం అంతటితో ఆగకుండా మంచినీళ్లు, మెమొంటోస్, సర్టిఫికెట్లు, టెంట్లు, మైకు ఇతర ఖర్చులకోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకుల నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడటం జిల్లా విద్యాశాఖ పరువు ను బజారుకు ఇడ్చినట్లు అయింది.

సైన్స్ ఫెయిర్ కు హాజరైన విద్యార్థులకు భోజనాలు సక్రమంగా పెట్టకపోవడం విచారకరం. టోకెన్లను కొంతమంది నిర్వాహకులకు అందజేసి విద్యార్థులకు ఒక పూట భోజనం పెట్టలేని దుస్థితికి రావటం గతంలో ఇటువంటి దారుణమైన పరిస్థితులు రాలేదు. జిల్లా కలెక్టర్ సైన్స్ ఫెయిర్ ఖర్చులకోసం ఐదు లక్షలు విడుదల చేస్తే వాటికి మసిబుసి మారేడు కాయ చేస్తూ, ఖర్చులన్నీ కలెక్టర్ విడుదల చేసిన సొమ్ములో నుంచి లెక్కలు చూపేందుకు ప్రయత్నించటం తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగి దాదాపు నెల రోజులకు పైగా గడుస్తున్నా కూడా ఇంతవరకు కలెక్టర్ కు ఆ లెక్కల వివరాలు అందజేయకపోవడం వారి నిరక్ష్యాన్లికి నిదర్శనంగా కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.

జిల్లా విద్యాశాఖ అధికారులను విద్యా సంస్థల నుంచి అదేవిధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేయమని జిల్లా కలెక్టర్ ఏమైనా ఆదేశాలు ఇచ్చారా? కలెక్టర్ విడుదల చేసిన ఐదు లక్షలు ఖర్చులకు సరిపోయినప్పుడు, డబ్బులు సరిపోవటం లేదని కలెక్టర్ దృష్టికి ఏమైనా తీసుకువెళ్లారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఇష్టం వచ్చినట్లు సైన్స్ ఫెయిర్ పేరుతో వసూళ్లకు పాల్పడటం దుమారాన్ని రేపుతున్నాయి. జరిగిన ఈ పరిణామాలపై డి ఈ ఓ ను "ప్రభాత వార్త ప్రతినిధి" వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ఫైల్ పై సంతకం చేసిన తర్వాత వివరాలు తెలియజేస్తానని వివరణ ఇచ్చారు.



# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన తూనికల ,కొలతల శాఖ అధికారి ప్రవీణ్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :



ఖమ్మం జిల్లా తూనికల ,కొలతల శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బక్కూరి ప్రవీణ్ కుమార్ రూ .5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. సోమవారం సాయత్రం ఖమ్మం రీజియన్ డిఎస్పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో వే బ్రిడ్జి ధ్రువీకరణ పత్రం జారీ చేసేందుకు తూలికల కొలతల ఏజెంట్ ను రూ.10 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరు ఏజెంట్ తూనికల కొలతల అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేకపోవడంతో ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈ క్రమంలో పక్కా ప్రణాళికతో తూనిక ల,కొలతల అధికారి జిల్లా కార్యాలయంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ.5 వేలు లంచంగా స్వీకరిస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. న్యాయస్థానం ముందు హాజరు పరిచి జైలుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

# తెల్లవారుజామున పక్షుల కిలకిల రాగాలు కనుమరుగు.

**అంతరిస్తున్న పక్షిజాతులు.**

**రేడియేషన్ ప్రభావమే ప్రధాన కారణం.**

**ఆధునిక పోకడలతోనే కనుమరుగు.**

*ఏన్కూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :*

ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే మానవులు ఎప్పుడు ప్రకృతితో కనెక్ట్ అయి ఉండాలని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతుంటారు.చాలా మంది అయితే ప్రకృతి ఆస్వాదనతో పాటు పక్షుల శబ్దాలు వినడం మనలో ఆనందనే కాదు..వాటి శబ్దాలు మానసిక ఆరోగ్యం పై సానుకూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు.పక్షులు చేసే రకరకాల శబ్దాలు వినడం వల్ల మనస్సు కుదుట పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రతిరోజు చూస్తేనే ఉంటాము.తెల్లవారు జామునే పక్షులు కిలకిల రాగాలు చేస్తుంటాయి.పెద్దగా అరుస్తుంటాయి.ఆ అందమైన పక్షుల అరుపులతోనే గ్రామాలలో చాలామంది నిద్రలేస్తుంటారు.తెల్లవారు తుండగా పక్షుల కిలకిల రాగాలతో పల్లెలు మేలుకొనేవి.ఎటు చూసినా పక్షుల రాగాలే..ఇవి ఒకప్పటి మాటలు.నేడు ఆ పరిస్థితి లేదు.రోజు రోజుకు వాతా వరణంలో వచ్చే మార్పులతో జీవజాతులు మనగడే ప్రశ్నార్ధకంగా మారింది.పక్షుల సరాగాలు ఇప్పుడు వినిపించడం లేదు.కొద్ది సంవత్సరాలు క్రితం పక్షు లు ఉదయాన్నే సందడి చేసేవి.కిల కిల మంటూ మురిపాలు కురిపించేవి.ఇం టి ముందర కట్టే వరి గొలుసులు.. తింటూ పక్షులు సంగీతాన్ని వినిపించేవి.తెల్ల వారకముందే మనుషులను ని ద్ర లేపేవి.ముద్దులొలికే పిచ్చుకలు చేస్తున్న చేష్టలు కనువిందు చేసేవి.ఊర పి చ్చుకల జాతి అంతరించుకుపోతుంది.రసా యన ఎరువులు..రేడియేషన్ ప్ర భావంతో ఇప్పటికే రాబంధులు కనుమరుగయ్యాయి. ఒకప్పుడు పశువులు చనిపోతే..అక్కడ రాబంధులు వాలి దానిని మొత్తం తినేసేవి.అటువంటిది ఇ ప్పుడు ఊళ్లల్లో పశువులు లేవు..రాబంధులు రావు..దీంతో రాబోయే రోజుల లో రాబంధులంటే ఇలా ఉండేవని చెప్పుకోవడమే.ఇంత జరుగుతున్న మన పాలకుల్లో మార్పు కనిపించడం లేదు.పర్యా వరణ పరిరక్షణకు కంకణ బద్ధు లు కావడం లేదు.విచ్చలవిడిగా మనం ఉప యోగించే ఎరువులు..సెల్ టవర్ల ప్రభావముతో పక్షజాతులైన రాబంధులు..గద్దలు..పాలపిట్ట లు..చిలకలు..గో రింకలు..కనిపించకుండా పోతున్నాయి.వా తావరణ మార్పులకు తోడు పక్షి జాతులు అంతరార్ధనముతో మానవ మనుగడే ప్రమాదంలో పడబోతుందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు.



**పిండేస్తున్న కొండలు..**

ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే కొండలు..గుట్టలు కనుమరుగవుతున్నాయి.ఫలితంగా ఎడారిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.ఇప్పటికే గుట్టలనీ కాలగర్భంలో కలిసిపోతున్నాయి.విచ్చల విడిగా.. ఇబ్బడి ముబ్బడిగా అమ్యామ్యాలకు ఆశపడి అడ్డగోలుగా అనుమతులు ఇస్తుంటే కొండలు దిక్కుతోచని స్థితిలో దీనంగా చూస్తున్నాయి.మానవుని అత్యాశకు బలమవుతున్నామని రోధిస్తున్నాయి.దేవుని గుట్టలైన..ఏ గుట్టలైన డబ్బుల రుచి మరిగిన బకాసురులు కొండలను పిండి చేయడంలో జంతువులు..పక్షులు కనిపించకుండా పోతున్నాయి.గుట్టలలో ఎలుగుబంట్లు..తోడేళ్లు..జింకలు..పక్షులు నివాసం ఉండేవి.ప్రస్తుతం జంతువులు జనారణ్యంలోకి పరుగులు పెడుతున్నాయి.ఇలా జరగడానికి కారణం కొండలు కనుమరుగు కావడమే.గుట్టలనే నివాసంగా చేసుకొని జీవించే జీవరాశుల పరిరక్షణకు ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవడం లేదు.

**రసాయని ఎరువులు..**

మన వ్యవసాయానికి వాడే రసాయని ఎరువులు వల్ల జంతువులు..పక్షులు చనిపోతున్నాయి.వాటిలో ఉండే విష పదార్థాల వల్ల పక్షులు అంతరించిపో తున్నాయి.పంటలు బాగా పండాలని మనము వాడే రసాయనాలతో పక్షులు ఆ పంటలను తిని తనువు చాలిస్తున్నాయి.పక్ష జాతుల్లో ఇప్పటికే పలు పక్షు లు కనుమరుగై పోయాయి.పూర్వం కోడి పిల్లలు గద్దలను చూసి భయపడేవి. ఇప్పుడు కోడి పిల్లలు లేవు..గద్దలు కానరావడం లేదు..గద్దలు..గోరింకాలు..చి లకలు..పిచ్చుకలు..ఒకటేమిటి భూమిమీద ఉన్న పక్షి జాతులన్నీ రాను రాను కనిపించకుండా పోయే దుస్థితి నెలకొంటుంది.

**సెల్ టవర్లతోనే ముప్పు..**

సెల్ లేని ఊరు లేదు.సెల్ టవర్ లేని పట్టణము లేదు.సెల్ టవర్ల వినియోగం తో రేడియేషన్ సమస్య ఉందని పర్యావరణ విశ్లేషకులు చెబుతున్నారు.వీటి వినియోగంతో మనుషులు సైతం..రోగాల బారిన పడుతున్నారు.రేడియేషన్ ప్రభావంతో పక్షులలో రోగాలు పెరుగుతున్నాయి.ఫలితంగా మృత్యువాత ప డుతున్నాయి.ఇటీవల కాలంలో ఎక్కువ కావడంతో అసలు పక్షులే కనిపించ కుండా పోతున్నాయి.భవిష్యత్తు తరాలకు మనం..పక్షులు అంటే ఇలా ఉం టాయని బొమ్మల ద్వారా చూపించే రోజులు వస్తున్నాయి.పర్యావరణ పరిర క్షణ కోసం..పాటు పడకపోతే భవిష్యత్తు అంధకారమే.దీనిపై ప్రభుత్వాలు.. పాలకులు స్పందించి పర్యావరణ పరిరక్షణ కోసం..నడుము బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఈసీఆర్ మాడ్యూల్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మాడ్యూల్**

**ఎంతగానో ఉపయోగం**

**గరిడేపల్లి పాఠశాల హెచ్ఎం తోటమళ్ళ పవన్ సులువుగా**

**చదువుకొని అర్థం చేసుకునేందుకు రూపొందించిందే ఈ మాడ్యూల్**

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి ప్రతిష్టా త్మకంగా తీసుకుని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు పరుస్తున్న (ఈ సిఆర్ ) ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమానికి అనుగుణంగా,విజయవంతంగా నిర్వహిం చడానికి, రూపొందించిన ఈసీర్ మా డ్యూల్ ను జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆవిష్కరించడం జరిగింది.కామేపల్లి మం డల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ ప్రోత్సా హంతో, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు,పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ వై.వి.ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్య క్షులు గుడిపూడి శ్రీనివాసరావు మార్గ ని ర్దేశంలో కామేపల్లి మండలంలో పనిచేస్తు న్న జిల్లా సంఘ బాధ్యులు,మండల బాధ్యుల సహకారంతో ఎంపియుపిఎస్ గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్ ఇంగ్లీష్ భాషను చదివేటప్పుడు ఎదురయ్యే అవరోధాలను, ఎదుర్కొనేందుకు,ఇంగ్లీషు భాషలోని పదాలను,వాక్యాలను తేలికగా అర్థం చేసుకుని ఖచ్చితత్వంతో, వేగంగా చదవ టానికి ఈసీఆర్ పై ఫోనిటిక్స్, ప్రొనన్షియే షన్ కి సంబంధించిన మాడ్యూల్ ని రూపొందించడం జరిగింది.ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల విద్యా ర్థినీ, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.ఈ మాడ్యూల్ ఈసీర్, ఎఫ్ ఎల్ సి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలను,ఇంగ్లీష్ భాషా భివృద్ధి లక్ష్యాలను, ఆశించిన అభ్యసనా సామర్థ్యాలను చేరుకోవటానికి దోహదప డుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి, కామేపల్లి మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు,జి ల్లా,మండల నాయకులు,పి ఆర్ టి యు రాష్ట్ర బాధ్యులు లాకావత్ బాలాజీ, నునావత్ వెంకన్న,జిల్లా బాధ్యులు గుడి పూడి శ్రీనివాసరావు,హరి ప్రసాద్,వెంకట్ రెడ్డి,మండల బాధ్యులు పిట్టల రాములు, తేజావత్ వెంకన్న,జైబా,మురళీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సత్యనారాయణ,మాలిక, పవన్ ,మూన్య,రవి తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ జీవనోపాధి!!

**ఉపాధి హామీ పనులను సర్పంచ్ హేమలత బాలాజీ**

*,కారేపల్లి: ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ పథకం జీవనోపాధిగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ అన్నారు.మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను సోమవారం సర్పంచ్ హేమలత బాలాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి కొద్దిసేపు పనులు చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భూములు లేని నిరుపేద కౌలు రైతు రైతులకు నిరుద్యోగ



యువతకు ఉపాధి హామీ పథకం జీవన ఉపాధికి ద్రోహదపడుతుందని తెలిపారు..మధ్యతరగతి కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పించడంఈ పథకం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఆనాడు నిరుపేదలకు దృష్టిలో పెట్టుకొని ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.గ్రామంలోని అవసరాలను గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయిస్తామనితెలిపారు.కూలీలకు సమయానికి పనులు కల్పించడం,వారి వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ సర్వన్ వార్డ్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి:ఏఐఆర్ఎఫ్ ఎస్ సి ఆర్ ఎం యు

*కారేపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏఐఆర్ఎఫ్ ఎస్ సి ఆర్ ఎం యు యూనియన్ల పిలుపుమేరకు కారేపల్లి రైల్వే స్టేషన్ పేవే ఆఫీస్ యూనిట్లలో సోమవారం శాంతియుతంగా రైల్వే కార్మికులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైల్వే కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం రైల్వే యాజమాన్యం



వెంటనే పరిష్కరించాలని కోరారు.వేతన సంఘం యొక్క సిఫార్సులను 1 12026 నుండి అందరు ఉద్యోగులకు పింఛనుదారులకు అమలు చేయాలన్నారు.సేఫ్టీ కేటగిరీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ రిస్క్, హార్డ్ష్ అలవెన్సును చెల్లించాలి ట్రాక్ మెయింటెనర్లకు రిస్క్ అలవెన్సును పెంచాలన్నారు.సెక్రెటరీ ట్రాక్ మెయింటెనర్లకు రూ.4200/ గ్రేడ్ పే ను మంజూరు చేయడంతోపాటు డైరెక్టు రిక్రూట్మెంట్ కోటాలోని 10 శాతం పోస్టులను ఎల్ డి సి ఈ కై కేటాయించి ఎల్ డి సి ఈ కి కి అందరకూ అవకాశం కల్పించాలన్నారు.కరువు భత్యం 112024 నుండి 50 శాతానికి చేరటం వలన లోకో పైలట్లకు కిలోమీటరేజి అలవెన్సును పెంచాలని70 శాతం రన్నింగ్ అలవెన్సును ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారుఅన్ని కేటగిరీల కేడర్ పునర్వ్యవస్థీకరణకు సత్వరమే తుది రూపం ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ ఎం యు డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్, సెక్రటరీ అంజి యాదవ్, అసిస్టెంట్ సెక్రటరీలు కరణ్ సింగ్, బాలాజీ, వైస్ చైర్మెన్లు సుందరయ్య, అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కృష్ణ తదితరులు పాల్గొన్నార

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సిఐ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను సిఐ నాగరాజు ఎసఐ యయాతి రాజుతో కలిసి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్ పాఠశాల కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కావల్సిన ర్యాంప్లు, లైటింగ్, త్రాగునీటి వసతులపై ఆరా తీశారు. ఎన్నికలు పటిష్టంగా జరిగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

